
SUNRISE EDUCATIONAL HUB
FIRST TIME IN ADILABAD HISTORY
SUNRISE SPECIAL FEATURES

www.jananinadam.com
Follow:

# జననినాదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

**జిల్లా వారిగా విలేకర్లు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జననినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,
సంప్రదించాల్సి నెంబర్
9550100197,9490111460

సంపుటి: 1 సంచిక: 274 | Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , & Hyderabad. | మంగళ వారం 29-04- 2025 | ➤ పేజీలు : 8 | ➤ వెల : రూ.2.00



## బాధ్యతాయుతంగా పరిష్కరించుకోండి..

2వ పేజీలో...

### భారత్ - పాక్‌కు అమెరికా సూచన

వాషింగ్టన్: పెహల్‌గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి తో భారత్–పాకిస్థాన్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ దాడిని భారత్‌తోపాటు అమెరికా సహా ప్రపంచ దేశాలు ముక్తఖంటంతో ఖండించాయి. పెహల్‌గామ్ ఉగ్రదాడిని అమెరికా అధ్యక్షుడు చెత్తపనిగా అభివర్ణించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ దాడి ఘటనపై అమెరికా తాజాగా మరోసారి స్పందించింది.



### నేను సిఎం అయిన రెండోరోజే..

2వ పేజీలో...

## గుండెపగిలిన కేసీఆర్

- అక్కసు వెళ్లగక్కేలా కెసిఆర్ ఎల్కతుర్తి ప్రసంగం
- బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు
- మ్మెల్యేలదే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత
- నమ్ముకున్న వారికే పదువులు వస్తాయి
- జానారెడ్డి నివాసంలో సిఎం రేవంత్ చర్చలు

హైదరాబాద్,ఏప్రిల్28 : తాను సీఎం అయినా రెండో రోజే కేసీఆర్ గుండె పగిలిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో గులాబీ బాస్ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..



### 26 రాఫెల్ విమానాల కోసం భారత్-ఫ్రాన్స్‌ల మధ్య కుదిరిన

## ఒప్పందం

2వ పేజీలో...

న్యూఢిల్లీ: నేవీ కోసం 26 రాఫెల్–ఎం యుద్ధ విమానాలను అందించేందుకు రూ. 63,000 కోట్ల ఒప్పందంపై సోమవారం భారత్–ఫ్రాన్స్‌లు సంతకాలు చేశాయి. ఫ్రాన్స్ నుండి 26 రాఫెల్ ఎం ఫైటర్ జెట్లు (మెరైన్ వేరియంట్స్) కొనుగోలు చేయడానికి భారత్ ఒప్పందంపై సంతకం చేయడంతో ఇరు ప్రభుత్వాల మధ్య రికార్డు స్థాయిలో ఒప్పందం కురినట్లైంది. ఒప్పందం ప్రకారం .. 21 సింగిల్ సీటర్ ఫైటర్ జెట్‌లు, నాలుగు ట్విన్ సీటర్ జెట్ ఫైటర్లను 2031 నాటికి అందించే అవకాశం ఉంది.



### ప్రజలను మభ్య పెట్టే యత్నంలో

## కేసీఆర్

### తెలంగాణకు ఏం చేశారో చెప్పలేని స్థితి బిఆర్ఎస్ మరితం పతనం ఖాయమన్న బండి

హైదరాబాద్, ఏప్రిల్28 : బిఆర్ ఎస్ వజ్రోత్సవ సభవల్ల దేశానికి, రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లే దని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామని, గెలుస్తామని ప్రకటించ డం ద్వారా ప్రజల్లో గందరగోళం సృష్టించడం తప్ప మరోటి లేదన్నా రు. కేవలం మభ్య పెట్టే యత్నాల్లో కేసీఆర్ ఉన్నారని విమర్శించారు. బిఆర్ఎస్ తన పాలనలో ఆ పార్టీ ఏం చేసిందో, ఏం చేయలేదో చెప్పుకోలేక పోయిందని అభిప్రా యపడ్డారు. తెలంగాణ ప్రజలకే ఏమీ చేయలేని ముఖ్యమంత్రి దేశానికి ఏం చేస్తారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ కాకపోతే.. అంతర్జాతీయ రాష్ట్ర సమితి పెట్టుకో వాలని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో తెరాస పతనం ప్రారంభ మైందని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వా న్ని తిట్టడానికి, భాజపాను విమ ర్శించడానికి, ప్రజలను తప్పుదోవ పట్టించడానికే వజ్రోత్సవ సభ నిర్వహించిందని సంజయ్ విమర్శించారు. 9ఏళ్ల పాలనలో తెరాస ఏం చేసిందో, భవిష్యత్తులో ఏం చేయబోతుందో..




### లోకాయుక్త,పలోకాయుక్తల

## ప్రమాణం

### రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్

హైదరాబాద్,ఏప్రిల్28:హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో లోకాయుక్త , ఉపలోకాయుక్తల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. లోకాయుక్తగా జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి , ఉపలోకాయుక్తగా బి.ఎస్.జగ్జీవన్ కుమార్ సోమవారం నాడు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ముఖ్యమైన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , పలువురు ప్రముఖులు హాజరయ్యారు.జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి ,బి.ఎస్.జగ్జీవన్ కుమార్లు తమ విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తిస్తూ, రాష్ట్రంలో అవినీతిని నిరోధించడానికి కృషి చేస్తారని ఈ సందర్భంగా హాజరైన వారు ఆశాభావం వ్యక్తం చేశారు. వీరి నియామకం రాష్ట్ర పాలనలో మరింత పారదర్శకత , జవాబుదారీతనాన్ని పెంచుతుందని భావిస్తున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంలో ఒక ముఖ్యమైన ఘట్టంగా పరిగణించబడుతోంది. లోకాయుక్త , ఉపలోకాయుక్తల నియామకంతో ప్రజలు తమ సమస్యలను, అవినీతికి సంబంధించిన ఫిర్యాదులను నిష్పక్షపాతంగా విచారించే ఒక ఉన్నత స్థాయి వేదికను ఆశించవచ్చు.



### ముస్తాబవుతున్న కేదార్‌నాథ్

## ఆలయం..

### పూలతో అలంకరణ

ఢిల్లీ,: చార్‌ధామ్ యాత్ర లో భాగంగా జ్యోతి ర్లింగ క్షేత్రమైన కేదార్‌నాథ్ ఆలయాన్ని మే2వ తేదీన ఓపెన్ చేయనున్నారు. ఈ విషయాన్ని బద్రీనాథ్– కేదార్‌నాథ్ ఆలయ కమిటీ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య వచ్చే నెల 2వ తేదీన ఉదయం ఆలయ తలుపులు తెరవనున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి.

2వ పేజీలో...



## భూ భకాసురులు

### భద్రాద్రిలో యదేచ్ఛగా ఆక్రమణలు

ఖమ్మం, ఏప్రిల్ 28,: ఇప్పటి వరకు పట్టణా లకు, సమీప మండలాలకు పరిమితమైన భూకబ్జాలు తాజాగా ఏజెన్సీ గ్రామాలకు పాకింది. పాత తేదీలతో నకిలీ నాన్ జుడిషి యల్ స్టాంప్స్, ఫోర్జరీ సంతకాలు చేసి మరణించిన వారి పేరుతో ఉన్న భూముల ను కొనుగోలు చేసినట్లు భూ భకాసురులు భూకబ్జాలకు తెర లేపారు. భద్రాద్రి కొత్తగూ డెం జిల్లా టేకులపల్లి మండలం గంగారం రెవెన్యూ గ్రామ పరిధిలో దశాబ్దాలుగా సాగు చేస్తున్న భూములపై కొందరు వ్యక్తు లు ముఠాగా ఏర్పడి రైతులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలుస్తోంది. పాల్వంచకు చెందిన కేటీ పీఎస్ డి ఈ స్థాయి అధికారితో పాటు స్థానికులు ఇద్దరు ఈ కబ్జాకు శ్రీకారం చుట్టారని ఆరోపణలు వెలబడుతున్నాయి. దీంతో బాధితులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే సంపత్ నగర్ కు చెందిన ఓ వృద్ధుడి భూమిపై కబ్జాదా రులు కన్నేసి గంగా రం రెవెన్యూ పరిధిలోని సంపత్ [illegible] కొనుగోలు..



2వ పేజీలో...

### నీ తల్లి, తాతను కాల్చి చంపింది ఎవరో

## గుర్తు చేసుకో

### బిలావల్ భుట్టోపై అసదుద్దీన్ ఒవైసీ ఫైర్

న్యూఢిల్లీ: సింధూ నది జలాలను భారత్ అడ్డుకుంటే రక్తం పారుతుందన్న పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ నేత బిలావల్ భుట్టో జర్దారీపై ఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు. పాక్ మాజీ ప్రధాని అయిన ఆయన తల్లి బెనజీర్ భుట్టో, ఆ దేశ మాజీ అధ్యక్షుడైన ఆయన తాత జుల్ఫికర్ అలీ భుట్టోను చంపింది ఎవరో గుర్తు చేసుకోవాల ని అన్నారు. 'వారు (ఉగ్రవాదులు) మీ అమ్మని కాల్చిచంపితే అది ఉగ్రవాదం. వారు (ఉగ్రవాదులు) మా తల్లులు, కుమార్తెలను చంపినప్పుడు, అది ఉగ్రవాదం కాదా?' అని ప్రశ్నించారు. కాగా, భారత్‌పై బిలావల్ భుట్టో వ్యాఖ్యలు చిన్నపిల్లల మాటలని అసదుద్దీన్ ఒవైసీ ఎద్దేవా చేశారు. 'అలాంటి చిన్నపిల్లల మాటలు మర్చి పోండి. తన తాతకు ఏమి జరిగిందో ఆయనకు తెలియదు? ఆయన తల్లిని ఉగ్రవాదులు కాల్చి చంపారు.

# ఆ విషయంలో మోడీ చేసిన పని నిజంగా సిగ్గుచేటు.. కాంగ్రెస్ చీఫ్ ఖర్గే ఫైర్

ఢిల్లీ,:ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారాలకు వస్తారు కానీ అఖిలపక్ష సమావేశాలకు రారు అని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. రాజస్థాన్ లోని జైపూర్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ సమావేశానికి ఖర్గే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ.. బీజేపీ ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ముందుగా పహల్గామ్ ఉగ్రదాడి లో మరణించిన వారికి నివాళులు అర్పించారు. అనంతరం దేశం పరువు తీసే సహాసం ఎవరైనా చేయాలని చూస్తే వారికి తగిన బుద్ధి చెప్పేందుకు కాంగ్రెస్ ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని తెలిపారు. అలాగే పహల్గామ్ ఉగ్రదాడిపై జరిగిన అఖిలపక్ష సమావేశానికి ప్రధాని మోడీ హాజరుకాకపోవడం మన దేశ దౌర్భాగ్యం అని అన్నారు. అంతేగాక ప్రధాని పదవిలో ఉండి రాకపోవడం నిజంగా సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. మోడీకి బీహార్ లో ఎన్నికల ప్రసంగాలు చేసేందుకు సమయం ఉంటుంది కానీ అఖిలపక్ష సమావేశానికి హాజరు కావడానికి సమయం లేదని ఎద్దేవా చేశారు. బెంగుళూరులో జరిగిన మీడియా సమావేశంలో ప్రధాని అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని చెప్పినట్లు గుర్తు చేశారు. ఎందుకంటే దేశ ఆత్మ గౌరవానికి భంగం కలిగినప్పుడు మనందరం ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందని సూచించానని చెప్పారు. ఇక ఈ సమావేశంలో ప్రధాని తదుపరి తీసుకోబోయే చర్యలకు సంబంధించిన ప్రణాళిక గురించి చెప్పడమే గాక, ప్రజల నుంచి సలహాలు కూడా తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. అంతేగాక కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీడబ్ల్యూసీ మీటింగ్ ఏర్పాటు చేసి, అందులో కేంద్రం తీసుకోబోయే ఏ చర్యకైనా తమ మద్దతు ఉంటుందని తీర్మానించామని చెప్పారు. ఇక ఈ క్లిష్ట సమయంలో ప్రభుత్వం తీసుకోబోయే ఏ చర్యకైనా తాము అండగా ఉంటామని అఖిలపక్ష సమావేశంలో కూడా చెప్పామని ఖర్గే వెల్లడించారు.

# నేను సిఎం అయిన రెండోరోజే గుండెపగిలిన కేసీఆర్



మొదటిపేజీ తరువాయి...

డిమాండ్లు ఏదైనా ఒక పథకం ప్రారంభిస్తే అర్హులకు అందేవరకు పని చేస్తానని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పింది చేస్తాడు అనే నమ్మకం కలిగేలా పని చేస్తానని పేర్కొన్నారు. ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేసీఆర్ ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ప్రసంగం అక్కసుతో కూడుకున్నదని ఆరోపించారు.'కేసీఆర్ ఖజానాను ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారు. భారాసను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారు. ఆయన ప్రసంగంలో స్పష్టత లేదు. రాహుల్‌గాంధీకి, నాకు గ్యాప్ ఉందనడం అవాస్తవం. రాహుల్‌కు, నాకు ఉన్న అనుబంధం ప్రపంచానికి చెప్పనవసరం లేదు. అవసరాలను బట్టి కేసీఆర్, మోదీ మాటలు మారుస్తున్నారు. దేశానికి ఇందిరాగాంధీ లాంటి ప్రధాని కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలి. ఎమ్మెల్యేలు వెళ్తేనే.. ప్రజల్లోకి పథకాలు వెళ్తాయి. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయి. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారని రేవంత్ హెచ్చరించారు. కేసీఆర్ సభకు అవసరమైనన్ని బస్సులు సమకూర్చినప్పటికీ, గతంలో ఖమ్మంలో రాహుల్ గాంధీ సభకు బస్సులు ఇవ్వకపోవడం మోసపూరిత చర్య అని మండిపడ్డారు.ఫోన్ ట్యాపింగ్ కేసుల గురించి రేవంత్ మాట్లాడుతూ.. చట్టం మేరకే చర్యలు తీసుకుంటామని, కేసీఆర్ లాగా నేను చట్టాన్ని అతిక్రమించను అని ఆయన అన్నారు. కేటీఆర్ మీద ఉన్న కేసులు కూడా చట్ట ప్రకారమే సాగిస్తామని స్పష్టం చేశారు. కాగా, అసెంబ్లీ సమావేశాల్లో తాను చేసిన వ్యాఖ్యలే కేసీఆర్ సభలో పునరావృతం చేశారని విమర్శించారు. కొంత మంది అధికారుల పని తీరు తెలిసినా, అవసరంగా ఉన్న కారణంగా వారి సేవలను కొనసాగించాల్సి వస్తోందన్నారు. కలెక్టర్ల మార్పు వేరే విషయమని, అవసరమైన మార్పులు చేసుకుంటామని వివరించారు. నన్ను నమ్ముకున్న వారిని నేను ఎప్పటికీ మర్చిపోనని, నన్ను నమ్మిన వారిలో ఒకరైన దయాకర్‌కు ఎమ్మెల్సీ పదవి వచ్చిందని చెప్పారు. ఓపికగా ఉన్న వారికే తన నుండి బాధ్యతలు వస్తాయని, బయటకి వెళ్లి విమర్శలు చేస్తే తనపై బాధ్యత ఉండదని అన్నారు. ఈ సందర్భంగా మావోయిస్టుల అంశంపై జానారెడ్డితో చర్చ జరిగినట్లు చెప్పారు. గతంలో మావోయిస్టులతో చర్చలు నిర్వహించిన అనుభవం జానారెడ్డి, కేకేలకు దగ్గర ఉందని, ఇప్పుడు కూడా అదే విధంగా వ్యవహరించేందుకు అధిష్టానం నిర్ణయాన్ని ఎదురుచూస్తున్నామని వెల్లడించారు. పార్టీ హైకమాండ్ కు సమాచారం ఇచ్చి, పీస్ కమిటీ రిక్వెస్ట్ పంపిస్తామని తెలిపారు. జానారెడ్డితో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. మావోయిస్టులతో చర్చల కోసం శాంతి కమిటీ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా సీఎం అన్నారు. మావోయిస్టుల అంశంపై జానారెడ్డి, కే కేశవరావు పార్టీలో చర్చిస్తారని తెలిపారు.

కేసీఆర్ ప్రసంగంలో పసలేదని.. ప్రభుత్వంపై ఆయన అక్కసంతా వెళ్లగక్కారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఎన్ని చెప్పినా.. బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారన్నారు. కేసీఆర్ ప్రసంగంలో స్పష్టతే లేదన్నారు. మా పిల్లలనే అసెంబ్లీలో ఎదుర్కొలేక పోతున్నారని కేసీఆర్ అంటున్నారు.. వాళ్ళు పిల్లలు అని తెలిశాక మరీ అసెంబ్లీకి ఎందుకు పంపిస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. మేం కక్ష సాధింపు చర్యలకు దిగమని.. తాను ఇంకో 20 ఏండ్లు రాజకీయాల్లో ఉంటానని తెలిపారు. కేటీఆర్ కేసు అయినా.. ఫోన్ ట్యాపింగ్ కేసు అయినా చట్టపరంగానే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ మాదిరిగా చట్టానికి వ్యతిరేకంగా కేసులు పెట్టి జైల్లో వేయించమన్నారు. బీఆర్ఎస్ నేతల అరెస్టులపై వస్తున్నాయని.. కానీ చట్టప్రకారమే నడుచుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర పథకాల ప్లానింగ్ కే సరిపోయిందని.. ఇకపై పథకాల గ్రౌండింగ్ పై ఫోకస్ పెడతామని చెప్పారు. కేసీఆర్ మాదిరిగా లాంఛింగ్.. క్లోజింగ్ స్కీములు ఉండవని..

# భద్రాద్రిలో యదేచ్చగా ఆక్రమణలు



చేసినట్లు రికార్డులు సృష్టించారని తెలుస్తోంది. 1970 కంటే ముందు నుంచి ఇక్కడ రైతులు వారి భూ ముల్లో సాగు చేసుకుంటున్నారు. రెవెన్యూ రికార్డులో రైతుల పేరు నమోదయి ఉంది. అట్టి భూ ములపై నకిలీ పత్రాలు సృష్టించి కేటీపీఎస్ లో డి ఈ గా విధులు నిర్వహిస్తు న్న అధికారి భూములను కొనుగోలు చేసినట్టు పాత తేదీల్లో తప్పుడు కాగితాలు సృ ష్టించి, అసలు రైతులను బెదిరిస్తున్నట్లు ఆరోపణలు వినబడుతున్నాయి. అతనికి ఓ మాజీ రౌడీ షీటర్ , స్థానికులు ఒకరు పూర్తి సహా య సహకారాలు అందిస్తున్నట్లు సమాచా రం.ఏజెన్సీ చట్టాలను అడ్డుపెట్టుకొని ప్రభుత్వ రికార్డుల్లో ఎలాంటి ఆధారాలు లేకున్నా, మరణించిన గిరిజనుల పేర్ల మీద పాత తేదీల పై నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి స్థానిక రైతులను బెదిరిస్తున్నట్లు సర్వత్రా ఆరోపణలు వెలబడుతున్నాయి. స్థానికంగా ఉండే ఓ రౌడీ షీటర్ ప్రణాళికలు రూపొందించి ఈ తంతు కొనసాగిస్తున్నాడని సమాచారం.చనిపోయిన వారి పేరుతో ఉన్న భూములను కొనుగోలు చేసినట్లు నకిలీ నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్లను, పాత తేదీలతో సృష్టించి కేటీపీఎస్ డి ఈ స్థాయి అధికారి కొనుగోలు చేసినట్లు పత్రాలను త యారుచేసి, అధికారులను పక్కతో పట్టిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే 200 ఎకరాల కు పైగా ఇలాంటి నకిలీ నాన్ జ్యుడీషియల్ స్టాంపు పేపర్లతో కబ్జాకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. గంగారం రెవెన్యూ పరిధిలోని సంపత్ నగర్ గ్రామంలో 50 సంవత్సరాల నుంచి అబ్బినేని సాంబశివరావు అనే వృద్ధ రైతు కు 12.08 ఎకరాల వ్యవసాయ

మొదటిపేజీ తరువాయి...

భూమి సా గు చేసుకుంటున్నాడు. 1968 లో కొండపల్లి గోపాల్ రావు అనే వ్యక్తి నుంచి సాంబశివరావు కొనుగోలు చేసినట్లు పహనీలు ఉన్నా యి. అప్పటి నుంచి రెవెన్యూ రికార్డులో సాంబశివరావు పేరు కొనసాగుతోంది.ఆ భూమిపై కబ్జాకోరుల ముఠా కన్ను పడింది. మరణించిన రైతుల నుంచి కేటీపీఎస్ లో డీగా పనిచేస్తున్న అధికారి నకిలీ పత్రాలు సృష్టించి కొనుగోలు చేసినట్లు రికార్డులను తయారు చేశారు. 17 సంవత్సరాల క్రితం ఆ భూమి అమ్మకాలు, కొనుగోలు జరిగినట్లు రికార్డులు తయారు చేశారు.2008 సంవత్సరములో రెడ్డి రామయ్య నుంచి తాటి లక్ష్మయ్య కొనుగోలు చేసినట్టు ఒక నకిలీ స్టాంప్ పేపర్ పై ఫోర్జరీ సంతకాలు చేసి తప్పుడు పత్రాలు సిద్ధం చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుడివాడ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో స్టాంప్ పేపర్లను కొనుగోలు చేసినట్లు చూపించారు. అట్టి భూమిని 2017 లో కే టి పి ఎస్ డి ఈ కి అమ్మినట్లు మరొక నకిలీ పత్రాలను సృష్టించారు. రెడ్డి రామయ్య, తాటి లక్ష్మయ్యలు గతంలో ఎప్పుడో మరణించారు. వారి పేరుతో గుడివాడ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్లు సృష్టించడంతో కబ్జా కోరుల బండారం బహిర్గతమైంది. అసలు రైతు అబ్బినేని సాంబశివరావు, మనవడు స మాచార హక్కు చట్టం ద్వారా గుడివాడ సబ్ రిజిస్టార్ ను సమాచారం కోరగా, సదరు స్టాంప్ పేపర్ తమ కార్యాలయం పరిధిలోనిది కాదని, నకిలీదని సమాచారం ఇవ్వడం తో వాస్తవం వెలుగులోకి వచ్చింది.ఇదే తరహాలో సుమారు 200 ఎకరాలకు పైబడి తప్పుడు పత్రాలతో కబ్జాకోరులు భూముల ఆక్రమణకు పాల్పడుతున్నట్లు తేటతెలమైంది. తన దగ్గర ఉన్న ఆధారాలతో సాంబశివరావు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. జిల్లాస్థాయి అధికారులు కబ్జాకోరుల ఆగడాలను అరికట్టి తమ భూములకు రక్షణ కల్పించాలని గంగారం రెవెన్యూ పరిధిలోని రైతులు కోరుతున్నారు.

# భూ భారతి దేశానికే రోల్ మోడల్ : మంత్రి కొండా సురేఖ



హత్నూర్ : తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి దేశానికే రోల్ మోడల్ అని అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం హత్నూర మండలం లోని దౌల్తాబాద్ ఎస్ ఎస్ సార్ ప్రైవేట్ ఫంక్షనల్లో భూభారతి అవగాహన సదస్సుకు , అటవీ, దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, టీజీ ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు లతో కలిసి పాల్గొన్నారు. దేశంలో తీవ్రవాదుల దాడికి నిరసనగా రెండు నిమిషాల సమయం మౌనం పాటించారు. జ్యోతి ప్రజ్వలన చేసి భూ భారతి చట్టం అవగాహన సదస్సును ప్రారంభించారు. అనంతరం భూభారతి- నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా అటవీ,దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... . దేశంలో తీవ్రవాదాన్ని నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వానికి తమ పార్టీ పూర్తి అండగా ఉంటుందని ఎంపీ రఘునందన్ రావుకు తెలిపారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్థకత ఏర్పడుతుందని అన్నారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో గ్రామ పరిపాలన అధికారులను ప్రభుత్వం నియమిస్తుందని తెలిపారు. భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి దేశానికే రోల్ మోడల్ అని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు - భూ భారతి చట్టం అని ఈ చట్టం లో హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, మ్యాప్ తయారీ ,పెండింగ్ సాదాబైనామా ధరఖాస్తుల పరిష్కారం అవకాశం ఉందన్నారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయాలని, భూమి హక్కులు మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదుకు, పాసు పుస్తకాలలో భూమి పటం ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. భూ సమస్యల పరిష్కారనికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, వ్యక్తికి ఆధార్ భూమికి భూధార్ కార్డుల జారీ చేస్తున్నట్లు చట్టంలో ఉందని తెలిపారు. ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు, రైతులకు ఉచిత న్యాయ సహాయం ,గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ఎవరైన ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వర్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారన్నీ కూడా పొందుపరిచారని, రికార్డులో తప్పుల సవరణకు ,హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు కూడా అవకాశం ఉందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. భూ భారతి చట్టం లో రైతులకు చట్టాలపై అవగాహన కల్పించి, భూ సమస్యలు లేకుండా చూడాలన్నారు. దేశంలో 5 కోట్ల కేసులు పెండింగులో ఉన్నాయని వాటిలో 3 కోట్ల వరకు భూ సంబంధిత కేసులే ఉన్నాయన్నారు. భూ రికార్డులు డిజిటల్ గా మార్చాలని ,భూ భూధార్ లాంటివి గతంలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కూడా అప్పటి ప్రభుత్వాలు అమలు చేయలేదన్నారు. గ్రామాల్లో ఉన్న గ్రామ కంఠం,అభది భూముల సర్వే జరగాలన్నారు. టి జి ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టం ఎంతో అనుభవజ్ఞులతో తయారు చేశారని, ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని, గతంలో పేద రైతులను న్యాయస్థానాల చుట్టూ తింపారని అని అన్నారు. ప్రజా పాలన అనంతరం రైతు సంక్షేమ కార్యక్రమాలు అనేకం జరిగాయన్నారు. రుణమాఫీ ,ఉచిత విద్యుత్ ,ఫ్రీ బస్ , 500 కే గ్యాస్ సిలిండర్, సన్నాళ్లకు బోనస్ ఇలాంటివి అమలు చేశారన్నారు. యువతకు అనేక ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ%% రైతులు, ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూభారతి, దానిలోని అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.జిల్లా స్థాయిలో రైతులకు, ప్రజలకు లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా న్యాయపరమైన సేవలు అందిస్తామన్నారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని కలెక్టర్ అన్నారు. ఇంతకు ముందు ఉన్న ధరణిలో కోల్పోయిన హక్కులు, కొత్త చట్టంలో ఎలాంటి హక్కులపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, అదనపు కలెక్టర్ మాధురి,ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి, తహసిల్దార్ పర్వీన్ షేక్, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లోకాయుక్త, ఉపలోకాయుక్తల ప్రమాణం

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్,ఏప్రిల్28 :హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో లోకాయుక్త , ఉపలోకాయుక్తల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. లోకాయుక్తగా జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి , ఉపలోకాయుక్తగా బి.ఎస్.జగ్జీవన్ కుమార్ సోమవారం నాడు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ముఖ్యమైన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , పలువురు ప్రముఖులు హాజరయ్యారు.జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి ,బి.ఎస్.జగ్జీవన్ కుమార్లు తమ విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తిస్తూ, రాష్ట్రంలో అవినీతిని నిరోధించడానికి కృషి చేస్తారని ఈ సందర్భంగా హాజరైన వారు ఆశాభావం వ్యక్తం చేశారు. వీరి నియామకం రాష్ట్ర పాలనలో మరింత పారదర్శకత , జవాబుదారీతనాన్ని పెంచుతుందని భావిస్తున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంలో ఒక ముఖ్యమైన ఘట్టంగా పరిగణించబడుతోంది. లోకాయుక్త , ఉపలోకాయుక్తల నియామకంతో ప్రజలు తమ సమస్యలను, అవినీతికి సంబంధించిన ఫిర్యాదులను నిష్పక్షపాతంగా విచారించే ఒక ఉన్నత స్థాయి వేదికను ఆశించవచ్చు.

## ముస్తాబవుతున్న కేదారనాథ్ ఆలయం..

మొదటిపేజీ తరువాయి...

ఆలయాన్ని పూలతో సర్వాంగ సుందరంగా అలంకరిస్తున్నారు. పరమేశ్వరుడి పవిత్ర ఆలయాలైన 12 జ్యోతిర్లింగాల్లో కేదార్‌నాథ్ ఆలయం ఒకటి. చార్‌ధామ్ యాత్రలో కేదార్ నాథ్ దేవాలయం సందర్శన భాగంగా ఉంటుంది. ఏటా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షల మంది భక్తులు కేదార్‌నాథ్‌కు చేరుకుని పరమేశ్వరుడ్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తుంటారు. అయితే ఏటా శీతాకాలం ప్రారంభం కాగానే ఈ ఆలయాన్ని మూసివేస్తారు. శీతాకాలంలో దాదాపు ఆరు నెలల పాటు ఈ ఆలయ తలుపులు మూసే ఉంటాయి. ఆ సమయంలో ఆలయం మొత్తం మంచుతో కప్పుకుపోయి ఉంటుంది. తిరిగి వేసవిలో ఈ ఆలయ తలుపులు తిరిగి తెరుస్తారు. ఇక బద్రీనాథ్ ఆలయాన్ని మే 4 నుంచి భక్తుల కోసం తెరవనున్నారు. చార్‌ధామ్ యాత్ర ఈ నెల 30 నుంచి ప్రారంభమవుతుంది. భక్తులు యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్‌లను సందర్శిస్తారు. ఈ యాత్ర నేపథ్యంలో గంగోత్రి, యమునోత్రి ఆలయాలను ఈ నెల 30 నుంచి తెరవనున్నారు.

## 26 రాఫెల్ విమానాల కోసం భారత్-ఫ్రాన్స్‌ల మధ్య కుదిరిన ఒప్పందం

మొదటిపేజీ తరువాయి...

ఈ ఒప్పందంలో ఫ్లీట్ నిర్వహణ, లాజిస్టికల్ సపోర్ట్, సిబ్బంది శిక్షణ ఇవ్వనుంది. నౌసేన్ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్, నేవీ వైస్ చీఫ్ వైస్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ మరియు భారతదేశంలోని ఫ్రెంచ్ రాయబారి థోరీ మాథౌ హాజరయ్యారు. ఐజిఎతో పాటు అనుబంధ ప్రభుత్వ వ్యాపార ఒప్పందాలు కూడా ముగిశాయి. ఈ ఒప్పందంపై సంతకం చేయడానికి ఫ్రెంచ్ రక్షణ మంత్రి భారతదేశాన్ని సందర్శించాల్సి వుంది. కానీ వ్యక్తి గత కారణాల రిత్యా అది వాయిదా పడింది. దీంతో రాఫెల్ ఒప్పందంపై ఇరువరు మంత్రులు ఐజిఎపై రిమోట్‌లో సంతకం చేశారు. ప్రస్తుతం రెండు విమాన వాహక నౌకలు ఐఎన్ఎస్ విక్రమాదిత్య, 2022 సెప్టెంబర్‌లో వినియోగంలోకి వచ్చిన స్వదేశీయంగా రూపొందించిన ఐఎన్ఎస్ విక్రాంత్‌ల నుండి మిగ్ -29 కె జెట్‌లను భారత నావికాదళం నిర్వహించనుంది.

## ప్రజలను మభ్య పెట్టే యత్నంలో కేసీఆర్

మొదటిపేజీ తరువాయి...

చెప్పకుండా భాజపా లక్ష్యంగానే సమావేశాలు నడిచాయని అన్నారు. రాష్ట్రంలో తెరాస పతనం మరింత ప్రారంభమైందని అభిప్రాయప డ్డారు. ఆ తీర్మానాల వల్ల రాష్ట్రానికి, దేశానికి ఎలాంటి ప్రయోజనం లేదని అభిప్రాయపడ్డారు. మోదీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థపై విమర్శలు చేసిన కేసీయార్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థను అప్పులపాలు చేసిందినిజం కాదా అని ప్రశ్నించారు. మోడీ విధానాల్ని ఇతర దేశాల అధినేతలు ప్రశంసించిన విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఈఎస్ఐ, సహారా కుంభకోణాలు వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. భాజపా మతతత్వ పార్టీ అన్న కేసీఆర్ విమర్శలపై బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. దేశానికే ఎంఐ ఎం పార్టీ క్యాన్సర్ లాంటిదని, అలాంటి క్యాన్సర్ గొంతులో వేసుకున్న ది కెసిర్ అని ఎదురుదాడికి దిగారు. ఎంఐఎం మతపార్టీ కాదా అని ప్రశ్నించారు. అవకాశమిస్తే కేసీఆర్ ముస్లింలకు 20శాతం రిజర్వేషన్లు కూడా అమలు చేస్తారని విమర్శించారు. కాంగ్రెస్- తెరాస ఒకటేనన్న సంజయ్.. కాదని చెప్పినా జనం నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. భాజపాను ఒంటరిగా ఎదుర్కోలేక భాజపాయేతర పక్షాలు ఒక్కటవుతు న్నాయని, ఎన్ని కూటములు ఏర్పడినా..తెలంగాణలో తదుపరి భాజపా దే అధికారమని స్పష్టం చేశారు. మహిళా గవర్నర్‌కు రాష్ట్రంలో కనీస గౌరవం దక్కడం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వ నిధులతోనే ఆయా గ్రామా లు అభివృద్ధి చెందాయని, అవార్డులు పొందాయని గుర్తు చేశారు. లక్షల కోట్ల అప్పులున్న తెలంగాణ ధనిక రాష్ట్రమా. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలిచ్చే పరిస్థితి లేదు.రాష్ట్రాన్ని అప్పులపాలుచేసి కేసీఆర్ కుటుంబంసంపాదించుకుందని బండి సంజయ్ విమర్శించారు.

## నీ తల్లి, తాతను కాల్చి చంపింది ఎవరో గుర్తు చేసుకో

మొదటిపేజీ తరువాయి...

కాబట్టి కనీసం ఆయన ఇలా మాట్లాడకూడదు. మీరు ఏమి మాట్లాడు తున్నారో మీకైనా తెలుసా? అమెరికా మీకు ఏదైనా ఇస్తే తప్ప దేశాన్ని నడపలేరు. అలాంటి మీరు మమల్ని ఎత్తిచూపేలా మాట్లాడతారు' అని విమర్శించారు. మరోవైపు అణు బాంబులను గురిపెట్టామన్న పాకిస్థాన్ నేతల బెదిరింపులపై అసదుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు. ఒక దేశంలోకి ప్రవేశించి అమాయకులను చంపితే, ఎంత పవర్ ఉన్నప్పటికి ఏ దేశం మౌనంగా ఉండదని స్పష్టం చేశారు. మీరు ఏ మతం గురించి మాట్లాడుతున్నారని నిలదీశారు. 'మీరు మా దేశంపై దాడి చేసిన విధానం, మతం అడిగి కాల్చివేయడం ఖవారిజ్ (ఇస్లాం మతం ఫిరాయింపుదారుల) కంటే హీనంగా ఉన్నారు. మీరు ఐఎస్ ఐఎస్ సానుభూతిపరులు' అని పాక్ నేతలను దుయ్యబట్టారు.

## బాధ్యతాయుతంగా పరిష్కరించుకోండి..

మొదటిపేజీ తరువాయి...

ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్తతలను ఇరు దేశాలు బాధ్యతాయుతంగా పరిష్క రించుకోవాలని యూఎస్ విదేశాంగ శాఖ సూచించింది. 'పెహ ల్‌గామ్ లోపర్యాటకులపై జరిగినదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ విషయంలో భారత్‌కు వాషింగ్టన్ అండగాఉంటుంది. ఇదిచాలా క్లిష్టమై న పరిస్థితి. భారత్-పాక్ మధ్య నెలకొన్న పరిణామాలను నిశితంగా గమనిస్తున్నాం. పరిస్థితిని చక్కదిద్దేలా బాధ్యతాయుతమైన పరిష్కారం కోసంఇరు దేశాలుకలిసి పనిచేయాలని మేంప్రోత్సహిస్తున్నాం' అని అమెరికా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి ఓ ప్రకటనలో వెల్లడించా రు. అంతకు ముందు ట్రంప్ కూడా పెహల్‌గామ్ ఉగ్రదాడిపై మాట్లా డారు. ఈ దాడి చెత్త పనిఅని పేర్కొన్నారు.కశ్మీర్ సమస్యను భారత్-పాక్‌లు పరిష్క రించుకుంటాయని తాము నమ్ముతున్నట్లు వ్యాఖ్యానించారు.





## మంచిర్యాలజర్నలిస్టులకురాష్ట్రస్థాయి గౌర వం

**-మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ అవార్డు - 2025 లభించిన, పిల్లి రవికిరణ్, మహమ్మద్ ఖాసీం, జాడ క్రాంతి కుమార్**



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి28:** మంచిర్యాల జిల్లా జర్నలిస్టులు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఆదివారం రాజమండ్రిలో అభిలాష హెల్పింగ్ హ్యాండ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ అవార్డు కార్యక్రమంలో ఉత్తమ జర్నలిస్టుల విభాగంలో రామకృష్ణాపూర్‌కు చెందిన పిల్లి రవికిరణ్ (తెలంగాణ వాణి) మందమర్రి ప్రాంతానికి చెందిన మహమ్మద్ ఖాసీం (ఉదయక్రాంతి), జాడ క్రాంతి కుమార్ (టైమ్స్ అఫ్ వార్త) మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్



అవార్డు-2025ను అందుకున్నారు.ప్రజల సమస్యలను, సామాజిక అంశాలను స్పష్టంగా ప్రజల ముందుకు తీసుకురావడంలో చూపిన నిబద్ధతకు గుర్తింపుగా వీరికి అవార్డులు లభించాయి. అవార్డు అందుకున్న సందర్భంగా పలువురు జర్నలిస్టులు, స్నేహితులు, స్థానిక ప్రజలు వీరిని అభినందించారు. ఈ సందర్భంగా అవార్డు పొందిన రవికిరణ్, మహమ్మద్ ఖాసీం, జాడ క్రాంతి కుమార్ మాట్లాడుతూ, "ఈ గౌరవం మాకు మరింత బాధ్యతను పెంచింది. ప్రజల వాస్తవ పరిస్థితులను వెలికి తీసేందుకు, న్యాయంగా సమాచారం అందించేందుకు కృషి చేస్తాం" అని తెలిపారు. ఈ అవార్డులతో మంచిర్యాల జిల్లా జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు లభించినట్లు పలువురు వ్యాఖ్యానించారు.

## పరామర్శ ఆర్థిక సాయం అందజేత



కమాన్ పూర్ ఏప్రిల్ 28: రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన మద్దెల రాజు ఇటీవల ప్రమాదానికి గురయ్యాడు.అడ్రియాల గనిలో జరిగిన ప్రమాదంలో కాలు విరిగింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమా పీవీరావు పరామర్శించారు. ఆయనకు రూ.2వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు కొవ్వూరి.సురేష్, బీఆర్ ఎస్ అధ్యక్షుడు బాద్రావు ప్రశాంత్ రావు,నందేవేన కుమార్, భోగే సతీష్,మండలి శంకర్, కెక్కెర్ల మోహన్,మెడగొండ తిరుపతి పాల్గొన్నారు.

## ఎస్సై రవికుమార్ కు బిజెపి నాయకుల సన్మానం



**జననినాదం,జైనూర్,ఏప్రిల్ 28:** జైనూర్ నూతన ఎస్సై రవికుమార్ ఇటీవల బాధ్యతలు స్వీకరించడంతో సోమవారం బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ రవికుమార్ కు సన్మానం చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని నాయకులు కోరారు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి తమ దృష్టికి తేవాలని అయన సూచించారు. ఈ సన్మాన కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆత్రం భీంరావ్, సాయి, ప్రవీణ్,రాహుల్ గుట్టే మహేష్ పాల్గోన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ఎంపికపై కొనసాగుతున్న పరిశీలన



**జననినాదంజైనూర్,ఏప్రిల్ 28:** రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడానికి ప్రజలు దరఖాస్తులు చేసుకోగా అర్హులైన లబ్ధిదారుల ఇండ్లకు వెల్లి నిజ నిజాలను పరిశీలన అధికారులుగా ఎంపీడీవో సుధాకర్ రెడ్డి జైనూర్ పంచాయతీరాజ్ డిఈ ఫజల్ హాక్ తోపాటు జైనూర్ మండల ఇన్చార్జి ఎం పి ఓ మోహన్, ఆయా పంచాయతీల కార్యదర్శులు గ్రామాల్లో ఇంటింటికి వెల్లి పరిశీలన చేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న అర్హుల జాబితా ప్రకారం అర్హులైన వారి ఇండ్లకు వెల్లి పరిశీలన చేసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం పరిశీలించిన నివేదికలను జిల్లా కలెక్టర్ కు పంపిస్తామని జైనూర్ ఎంపీడీవో సుధాకర్ రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం మొదటి విడత కింద మండలంలోని 25 గ్రామపంచాయతీలో 235 మంది దరఖాస్తు దారుల ఇంటికి వెల్లి పరిశీలన చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ నెల 30లోగా ఈ పరిశీలన కార్యక్రమం ముగుస్తుందని ఎంపీడీవో సుధాకర్ రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలలో దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను గ్రామసభల్లో ఇందిరమ్మ కమిటీల సమక్షంలో అర్హులైన జాబితా గతంలో తయారు చేయడం జరిగిందని అందులో మొదటి విడత కింద మండలానికి కేటాయించిన సంఖ్య ప్రకారం వారి ఇండ్లకు వెల్లి పరిశీలన చేస్తున్నామని ఎంపీడీవో తెలిపారు.

## ఉపాధి కూలీలను శ్రమదోపిడికి గురి చేస్తున్న ప్రభుత్వాలు

**-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్**



మంథని ప్రతినిధి,ఏప్రిల్ 28: ఉపాధి కూలీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్రమదోపిడికి గురి చేస్తున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్ ఆరోపించారు. సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంథని మండ లం తోట గోపయ్య పల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ పనులను సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ వేసవి కాలంలో కూలీలు ఎండలో మూడు కిలోమీటర్లు కాలినడకన నడిచి వెల్లి అడవి ప్రాంతంలో ఉపాధి హామీ పనులు చేస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు. ఇంత దూరం ఎర్రటి ఎండలో కాలినడకన వచ్చి పనిచేసిన కూలి గిట్టుబాటు కావడం లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీలను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నాయని విమర్శించారు.వారం వారం ప్లే స్లిప్పులు వేతనాలు విడుదల చేసి సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు కన్వీనర్ గా తోట వెంకటేశం సభ్యులుగా రమేష్ రెడ్డి మల్లయ్య సాయికుమార్ శ్రీను తదితరులను ఎన్నుకున్నారు.

## యూపీఎస్సీ ఫలితాల్లో మెరిసిన తండా బిడ్డడు

**- ఐఏఎస్ గా ఎంపికైన సాయిచైతన్యకు ఘన సన్మానం**

**- శుభాకాంక్షలు తెలిపిన బోథ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గజేందర్**



జననినాదం,అదిలాబాద్‌జిల్లా ప్రతినిధి28: యూపీఎస్సీ ఫలితాల్లో తలమడుగు మండలంలోని తండా వాసి తన ప్రతిభను చాటుకున్నారు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో 68వ ర్యాంకు సాధించిన జాదవ్ సాయి చైతన్య ఐఏఎస్ గా ఎంపికైనారు. ఈ సందర్భంగా మండలంలోని సాయి చైతన్య సొంత గ్రామమైన పల్లి(బి)లో సోమవారం భారీ సన్మాన సభ ఏర్పాటు చేశారు. జాదవ్ సాయి చైతన్య ఐఏఎస్ గా ఎంపికైన సందర్భంగా బోథ్ అసెంబ్లీ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాబురావు, మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ కళ్యాణం రాజేశ్వర్ తో కలిసి సాయి చైతన్య, ఆయన తల్లిదండ్రులను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బోథ్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్. మాట్లాడుతూ తండాలో పుట్టిన బిడ్డా, పేదరికంలో పుట్టి, కష్టపడి సివిల్ లో 68వ ర్యాంక్ సాధించడం ఆదిలాబాద్ అభినందనీయమని చెప్పారు. సాయి చైతన్యకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. తండా వాసి ఐఏఎస్ అధికారిగా ఎంపిక అవడం గ్రామానికే కాదు మండలం, జిల్లాకే గర్వకారణం అని అన్నారు. జాతి పేరు నిలబెట్టిన ఆయనను ఆదర్శంగా తీసుకొని చదివి మరిన్ని ఉద్యోగాలు పొందాలని కోరారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గోన్నారు.

## ఉగ్రదాడికి నిరసనగా నేడు పెద్దపల్లి బంద్



పెద్దపల్లి ప్రతినిధి: ఈనెల 22న కాశ్మీర్ అనంతనాగ్ జిల్లా పహాల్గామ్ లో యాత్రికులపై పాకిస్థాన్ ఉగ్రవాదుల దాడి చేసి 28 మందిని చంపిన ఘటనను పెద్దపల్లి ఛాంబర్ ఆఫ్ కామర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కమల్ కిషోర్ శారడ, సయ్యద్ మస్రత్, కోశాధికారి కొమురవెల్లి జయప్రకాష్ ఖండించారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉగ్రవాదుల చర్యలను నిరసిస్తూ ఈనెల 29 న మంగళవారం పెద్దపల్లి బందుకు పిలుపునిస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బందులో పాల్గొనాలని కోరారు. లారీ అసోసియేషన్, ఆటో యూనియన్, కూరగాయల మార్కెట్, ఆటోలు, వ్యాన్ అసోసియేషన్, ఇతర ఇండస్ట్రీ సంస్థలు బందుకు మద్దతు ప్రకటించారని తెలిపారు. మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు బందు పాటించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాదూరి వినోద్ కుమార్, దేవరకొండ రాజు, వనపర్తి శ్రీనివాస్, కొత్తపల్లి సత్యనారాయణ, తాహెర్ ఖాన్, లక్ష్మీనారాయణ, అఖిల్, ఖరీం, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జైనూర్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు

**జననినాదం,జైనూర్ ఏప్రిల్ 28:** మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ యార్డులో మంగళవారం ఉదయం 11 గంటలకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జైనూర్ మండల అంబేద్కర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు కాంబ్లే బాబాసాహెబ్ తెలిపారు. ఈ జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు ఉద్యోగులకు ఆహ్వానించామని ఆయన తెలిపారు. ఈ వేడుకల్లో మండలంలోని గ్రామ గ్రామాల నుండి దళిత నాయకులు దళితులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కొహెడలో దొంగల బీభత్సం..

### 30 గొర్రెలను ఎత్తుకెళ్లిన దుండగులు



హైదరాబాద్: హైదరాబాద్ శివార్లలోని హయత్‌నగర్ కొహెడలో దొంగలు బీభత్సం సృష్టించారు. గొర్రెల మంద వద్ద కావలిగా ఉన్నవారిపై దాడిచేసి 30 గొర్లను ఎత్తుకెల్లారు. నవీన్ అనే వ్యక్తి కుషాయిగూడల పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అతని తండ్రికి గొర్రెల మంద ఉన్నది. తండ్రికి అనారోగ్యం కారణంగా ఆదివారం రాత్రి నవీన్‌తోపాటు మరో వ్యక్తి మందకాడికి కావలిగా వెల్లారు. అర్ధరాత్రి దాటిన తర్వాత నిద్రిస్తున్న వారిపై కత్తులతో దాడిచేసిన దుండగులు.. గొర్రెలను అపహరించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. దుండగుల దాడిలో తీవ్రంగా గాయపడిన నవీన్‌ను దవాఖానకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సిఎస్‌గా రామకృష్ణారావు నియామకం

- సిఎం రేవంత్‌ను కలిసిన కొత్త సిఎస్
- హెచ్ఆర్‌డి వైస్ ఛైర్‌పర్సన్‌గా శాంతికుమారి




హైదరాబాద్,ఏప్రిల్28: తెలంగాణ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి కె. రామకృష్ణారావును నియమించింది. ప్రస్తుత సీఎస్ శాంతికుమారి ఈ నెల 30 పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కొత్త సీఎస్ నియామకంపై గత కొంత కాలంగా ప్రభుత్వం తీవ్ర కసరత్తు చేసింది. సీనియారిటీ- జాబితా ప్రకారం..రామకృష్ణారావుతోపాటు- ఆరుగురు అధికారులు రేసులో నిలిచారు. వారందరి పేర్లను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం సమర్థత, అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రామకృష్ణారావును సీఎస్‌గా నియమించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆయనను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ క్రమంలో రామకృష్ణారావు సోమవారం సిఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సిఎం ఆయనను అభినందించారు. ఇదిలావుంటే పదవీవిరమణ చేస్తున్న సీఎస్ శాంతి కుమారికి కీలక బాధ్యత అప్పగించారు.

2వ

## మే 1 నుంచి జూన్ 10 వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహణ

### పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి ప్రతినిధి: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థుల కోసం మే 1 నుంచి జూన్ 10 వరకు ఉచితంగా సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం తెలిపారు. వేసవి సెలవులలో జిల్లాలోని అన్ని గ్రామాల లో 1 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థుల కోసం 400 మంది వాలంటీర్లతో 305 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గం.వరకు సమ్మర్ క్యాంప్ ఉంటుందని అన్నారు. ఈ సమ్మర్ క్యాంపుకు ఎలాంటి ఎంట్రీ ఫీజు ఉండదని, పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్నామని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఈ సమ్మర్ క్యాంపు నిర్వహించ డం జరుగుతుందని, వాలంటీర్లు విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగే విధంగా గైడెన్స్ ఇస్తారని, సమ్మర్ క్యాంపులో అందు బాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పిల్లలపై మంచి ప్రభావం పడే విధంగా చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ అన్నారు. విద్యా ర్థులకు గొప్ప లక్ష్యాలను ఏర్పరచు కోవడం నేర్పాలని, సమ్మర్ క్యాంపు ఉల్లాస వంతంగా నిర్వహిస్తూ జీవితానికి అవసరమైన ముఖ్య పాఠాలను బోధించ డం, క్రీడలు, నీతి కథలు చెప్పడం, చదువు ప్రాముఖ్యత వివరించడం, విలువలు, మోరల్స్ బోధిస్తామని కలెక్టర్ తెలిపారు. సమ్మర్ లో జరిగే సమ్మర్ క్యాంపును 1 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా సమ్మర్ క్యాంప్ కు పంపాలని, వాలంటీ ర్లకు గౌరవ వేతనం కూడా ఇవ్వడం జరుగుతుందని ఈ సమ్మర్ క్యాంప్ ను అందరూ వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

ఆరు నెలల క్రితం ప్రేమ వివాహం..

కూల్‌డ్రింక్‌లో ఎలుకల మందు తాగి

# యువజంట మృతి




కొత్తగూడెం జిల్లా , టేకులపల్లి, ఏప్రిల్ 28: కొత్తగూడెం జిల్లా టేకులపల్లిలో విషాదం చోటుచేసుకున్నది. కుటుంబ సభ్యుల వేధింపులు తట్టుకోలేక ఆరు నెలల క్రితమే ప్రేమ పెండ్లి చేసుకున్న ఓ యువజంట ఆత్మహత్య చేసుకున్నారు. టేకులపల్లి మండలం దాస్ తండా గ్రామపంచాయతీ రేగుల తండాకు చెందిన ఇస్లావ దీపిక (19), వెంకట్యా తండాకు బోడ శ్రీను(23) ప్రేమించుకున్నారు. వారి వివాహానికి పెద్దలు ఒప్పుకోకపోవడంతో కుటుంబాన్ని ఎదిరించి ఆరు నెలల క్రితం వివాహం చేసుకున్నారు. కొన్ని రోజులపాటు కుటుంబానికి దూరంగా ఉన్న యువజంట.. ఆ తర్వాత వెంకట్యా తండాలోని శ్రీని నివాసానికి వచ్చారు. గత రెండు నెలలుగా కుటుంబ సభ్యులు వరకట్నం కోసం ఒత్తిడి చేస్తున్నారు. దీంతో వారిమధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. దీపిక ప్రస్తుతం మూడు నెలల గర్భవతి. అయితే కుటుంబ కలహాలతో విసిగిపోయిన శ్రీను.. ఈ నెల 24న కూల్‌డ్రింక్‌లో గడ్డి మందు, ఎలకల మందు కలుపుకొని తాగాడు. తర్వాత ఈ విషయం భార్యకు తెలిపాడు. దీంతో ఆమె కూడా ఆ కూల్‌డ్రింక్ తాగింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు భార్యాభర్తలను తొలత కొత్తగూడెం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ఖమ్మం జిల్లా హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ దీపిక ఈనెల 25న మృతి చెందింది. తాజాగా శ్రీను కూడా ఆదివారం రాత్రి ఒంటి గంటకు చనిపోయాడు. ఎంతో ఆశతో పెద్దలను ఎదిరించి ప్రేమ వివాహం చేసుకున్న జంట ఆరు నెలలు కూడా గడవక ముందే కుటుంబ కలహాల కారణంగా తనువులు చాలించడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# స్పేస్‌లో సౌర విద్యుత్తు..

# వైర్ల అవసరం లేకుండానే భూమికి!

- అంతరిక్షం నుంచి నేరుగా భూమికి
- మైక్రోవేవ్ రూపంలో ట్రాన్స్‌మిషన్
- జపాన్ శాస్త్రవేత్తల పరిశోధన
- త్వరలో శాటిలైట్ ప్రయోగం



టోక్యో, : అంతరిక్షంలో సౌరవిద్యుత్తును ఉత్పత్తి చేసేందుకు జపాన్ సన్నాహాలు చేస్తున్నది. స్పేస్‌లో సూర్యరశ్మి సాయంతో కరెంటును తయారు చేసి, అక్కడి నుంచి నేరుగా భూమిపైకి పంపించేందుకు ప్రణాళికలు రచిస్తున్నది. స్పేస్ నుంచి భూమిపైకి వైర్ల అవసరం లేకుండానే, మైక్రోవేవ్ రూపంలో ఆ విద్యుత్తును పంపించేలా ప్రయోగాలు చేస్తున్నది. ఈ అసాధ్యాన్ని సుసాధ్యం చేయాలని జపాన్ స్పేస్ సిస్టమ్స్ (జేఎస్ఎస్) శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఒహిసామా (జపనీస్‌లో సూర్యుడు) పేరిట చేపడుతున్న ఈ ప్రయోగం కోసం ఇప్పటికే జపాన్ శాస్త్రవేత్తలు అన్నీ సంసిద్ధం చేశారు. కచ్చితమైన సమాచారం లేనప్పటికీ, ఏప్రిల్ తర్వాత ఏ క్షణంలోనైనా ఈ ప్రయోగం నిర్వహించే ఆస్కారం ఉంది.ఎనర్జీ బీమ్ రూపంలో: ప్రయోగంలో భాగంగా 400 పౌండ్(180 గ్రాములు) మాత్రమే బరువుండే ఓ శాటిలైట్‌ను శాస్త్రవేత్తలు అంతరిక్షంలోకి పంపించనున్నారు. ఈ శాటిలైట్‌లో 2 స్కేర్ మీటర్ల సోలార్ ప్యానెళ్లు ఉంటాయి. ఈ సోలార్ ప్యానెల్ సూర్యరశ్మిని గ్రహించి విద్యుత్తును ఉత్పత్తి చేస్తుంది. ఆ విద్యుత్తును బ్యాటరీలో స్టోర్ చేస్తుంది. సాధారణంగా భూమిపై సోలార్ ప్యానెళ్లు ఉత్పత్తి చేసే కరెంట్‌ను వైర్ల సాయంతో సరఫరా చేస్తారు. అయితే, స్పేస్‌లో వైర్ల సదుపాయం లేకపోవడంతో స్పేస్ నుంచి భూమికి ఈ విధంగా విద్యుత్తును పంపించడం సాధ్యపడదు. ఈ నేపథ్యంలో జపాన్ శాస్త్రవేత్తలు కొత్త పద్ధతిపై దృష్టి సారించారు. స్పేస్‌లో ఉత్పత్తి అయిన విద్యుత్తును తొలుత మైక్రోవేవ్ రూపంలోకి మారుస్తారు. ఆ తర్వాత ఎనర్జీ బీమ్ రూపంలో ఆ విద్యుత్తును భూమికి పంపిస్తారు. భూమిపై ఉండే యాంటెన్నాలు దాన్ని రిసీవ్ చేసుకుంటాయి. ప్రస్తుతానికి చాలా తక్కువ మొత్తంలో సౌర విద్యుత్తును ఉత్పత్తి చేసేందుకు ప్రయోగం చేస్తున్నారు. ఈ ప్రయోగం విజయవంతమైతే, భవిష్యత్తులో పెద్దమొత్తంలో ఉత్పత్తి చేయాలని జపాన్ శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.గతంలోనే అమెరికా పరిశోధనలు: స్పేస్‌లో సౌర విద్యుత్తు ఉత్పత్తిపై ప్రయోగాలు చేయడం ఇదే మొదటిసారి కాదు. 2020లో ఎక్స్-37బీ ఆర్బిటల్ టెస్ట్ వెహికిల్ ద్వారా యూఎస్ నావల్ రిసెర్చ్ ల్యాబొరేటరీ (ఎన్ఆర్ఎల్) పరిశోధకులు స్పేస్‌లో సౌర విద్యుత్తును ఉత్పత్తి చేశారు. వైర్ల అవసరం లేకుండానే మైక్రోవేవ్ ఎనర్జీ రూపంలో దాన్ని భూమిపైకి పంపించారు. అయితే, కిలోవాట్-అవర్ సౌర విద్యుత్తు ఉత్పత్తికి ఎక్కువ వ్యయం అవడంతో ఆ పరిశోధనలకు స్వస్తి పలికారు. ఇప్పుడు భూమిపై కిలోవాట్-అవర్ సౌర విద్యుత్తు ఉత్పత్తికి 5 సెంట్స్ (100 అంటే ఒక డాలర్) మాత్రమే వ్యయం అవుతుండటంతో జపాన్ పరిశోధకులు ప్రయోగం చేస్తున్నారు.

# ఉగ్రదాడిపై "మానవత" ఆగ్రహం



- పర్యాటకుల మృతికి ఘన నివాళి
- మతోన్మాద పాక్ ముష్కరులు మూల్యం చెల్లించక తప్పదు

తిరుపతి,ఏప్రిల్ 28: కాశ్మీర్ లోని పహల్గాంలో మతోన్మాద పాక్ ఉగ్రవాదులు పర్యాటకులపై విచక్షణారహితంగా దాడి చేసి కాల్చి చంపిన పాక్ ముష్కరులు మూల్యం చెల్లించక తప్పదని తిరుపతి మానవత శాఖ తీవ్రంగా హెచ్చరించి, ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆదివారం ఉదయం తిరుపతిలోని రుద్రరాజు సంపూర్ణమ్మ గార్డెన్స్ లో జరిగిన సమావేశంలో మానవతా సభ్యులు ముష్కరుల దాడిలో మృతి చెందిన హిందూ బంధువులకు మౌనం పాటించి, ఘన నివాళి అర్పించారు. కాశ్మీర్ ఘటనను మతోన్మాద దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. ఓంకారంతో పుష్పాంజలి ఘటించి భారత్ మాతాకీ జై, వందేమాతరం, జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. పాక్ ఉగ్రవాద ముష్కరులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హిందూ దేశంలో పాక ఉగ్రవాదులను ఏరి పారేయాలి అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భగవంతుని ప్రార్థించారు. అనంతరం మానవతా నెలవారి సమావేశం నిర్వహించి భవిష్యత్తు కార్యాచరణ పై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మానవతా సెంట్రల్ కమిటీ డైరెక్టర్ ఎన్వి కృష్ణారెడ్డి, చైర్మన్ భార్గవ, కో చైర్మన్ రాళ్లపల్లి మాధవ నాయుడు, అధ్యక్షులు ఎన్వి రమణ, కార్యదర్శి సుకుమార్ రాజు, కోశాధికారి భాస్కర్ రెడ్డి, కమిటీ సభ్యులు వేణుగోపాల్, పద్మనాభం, భాగ్యలక్ష్మి, చంద్రశేఖర్ రెడ్డి, సిరిగిరి శంకర్ రాజు, గురు ప్రసాద్, రిటైర్డ్ ఇన్స్పెక్టర్ కృష్ణయ్య, సాయి కృష్ణమరాజు, సుందర కుమార్ రాజు, కోనేటి రవి రాజు,బాలాజీ నాయుడు, మాధవ రాజు, నరసింహులు, మార్కండేయ రెడ్డి, రామస్వామి, సాయి రెడ్డి, నిరంజన్ నాయుడు, లోక్ సింగ్, షణ్ముగం, రమణయ్య, సుధాకర్ బాబు, నీరజ,భార్గవి, నవీన్, ప్రవీణ్, లోకేష్, సుధాకర్ అధిక సంఖ్యలో మానవతామూర్తులు పాల్గొన్నారు.

# మైసిగండిలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



అచ్చంపేట : గత రెండు నెలల క్రితం హార్ట్ సర్జరీ చేయించుకొని కొద్దికాలం పాటు విశ్రాంతి తీసుకున్న అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ సోమవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి నియోజకవర్గ ప్రజలను కలిసేందుకు బయలు దేరారు. ఈ సందర్భంగా వైసీగంటి వద్ద ఎమ్మెల్యే దంపతులు ముందుగా మైసిగం డిలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ నేపథ్యంలో మాలమహానా డు డివిజన్ నాయకులు స్వాగతంపలికారు. అనారోగ్య పరిస్థితుల నుంచి మామూలు స్థితికి చేరుకోవడం ఆ దేవాది దేవుళ్ల దయ అని అన్నారు. ఈ క్రమంలో అటు నుండి నేరుగా శ్రీ ఉమామహేశ్వర క్షేత్రంలో పూజలు అలాగే రంగాపూర్ గ్రామంలో గల నిరంజన్ షావలి దర్గాలో మైనార్టీ నాయకులతో కలిసి ప్రార్థనలు, అనంతరం అచ్చంపేట పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో పూజలు, తదుపరి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయనున్నారు. ఈ నేపథ్యంలో వంగూరు ఉప్పునుంతల అచ్చంపేట, అమ్రాబాద్, పదర, లింగాల, బల్మూర్, చారగొండ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద మొత్తంలో ఎమ్మెల్యేను

# ఆడపిల్ల పుట్టిందని హాస్పిటల్లోనే పాపను వదిలేశారు!

## డాక్టర్ వీడియో వైరల్.. తర్వాత ఏమైందంటే?




గతంలో కొడుకు పట్టలేదని భార్యకు విడాకులు, చంపడం, రెండో పెళ్లి చేసుకోవడం, పురిట్లోనే బిడ్డను చంపడం, చెత్తకుప్పలో పడేయడం వంటి ఘటనలు ఎన్నో చూసి ఉంటారు. ఇప్పటి కూడా ఆడపిల్ల పుడుతుంది అని చాలా మంది తల్లిదండ్రులు భయపడుతున్నట్లు తెలుస్తోంది. ఆడపిల్ల పుట్టిందని ఓ ఫ్యామిలీ చేసిన నిర్వాకం తాజాగా వెలుగులోకి వచ్చింది. మళ్లీ ఆడపిల్ల పుట్టిందని ఓ కుటుంబం హాస్పిటల్లోనే పాపను వదిలేసి పోవాలని నిర్ణయం తీసుకున్నట్లు ఓ లేడీ డాక్టర్ పాపను చూపిస్తూ ఓ వీడియో చేశారు. వీడియోలో లేడీ డాక్టర్ మాట్లాడుతూ.. ఒక రోజు ముందే తమ హస్పిటల్లో ఒక ఆడపిల్ల పుట్టిందని, తన అమ్మకు పాప మూడో కూతురు కావడంతో ఆ ఫ్యామిలీ చాలా దిగులుతో ఉన్నారని చెప్పారు. తనను హాస్పిటల్లోనే వదిలేయాలని ఫ్యామిలీ నిర్ణయం తీసుకుందని, కనీసం పాప తండ్రి ఇప్పటి వరకు రాలేదని చెప్పుకొచ్చారు. ఇది తనకు ఎంతో బాధను కలిగించిందని డాక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశానికి ప్రెసిడెంట్ ఒక మహిళ అని, దేశం గర్వించదగ్గ మహిళ ఆస్ట్రోనాట్ సునీతా విలియమ్స్ భారత మహిళ అని మహిళల గొప్పతనం గురించి వివరించారు. 21 శతాబ్దంలో కూడా ఆడపిల్ల పుట్టిందని ఇలాంటి నిర్ణయం తీసుకోవడం ఎంత వరకు కరెక్ట్ అని ఆమె వీడియో చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఇంత ముద్దుగా ఉన్న పాపను ఎలా వదిలి వెళ్లిపోవాలని అనిపించిందని నెటిజన్లు తీవ్ర స్థాయిలో ఆ ఫ్యామిలీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఆ చంటి పాపను మేము ఆ పాపను దత్తత తీసుకొని పెంచుకుంటామని చాలామంది కామెంట్స్ చేశారు. ఇక వీడియో వైరల్ కావడంతో పాప తండ్రి, ఫ్యామిలీ తాము చేసిన తప్పు తెలుసుకున్నారు. ఈ మేరకు లేడీ డాక్టర్ మరో వీడియో విడుదల చేశారు. పాపను ఇంటికి తీసుకెళ్లడానికి రెడీగా ఉందని, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ వల్లే ఆ ఫ్యామిలి తమ తప్పు తెలుసుకుందని వివరించారు. ఈ సందర్భంగా నెటిజన్లకు లేడీ డాక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇప్పటికైన ఆడపిల్ల పుట్టిందని వదిలివేయకుండా ఇలాంటి వారు మారాలని నెటిజన్లు కోరుతున్నారు. కాగా, ఆ పాప ఫ్యామిలీ డీటెయిల్స్ మాత్రం డాక్టర్ గోప్యంగా ఉంచారు.

# నీలి పంట రహస్యాల 'నీలంపు రాశి'

రచయిత్రి చంద్రలత చాలా ఒద్దికగా, ఓపికగా రాసిన సౌందర్యత్మక కావ్యం, చారిత్రాత్మక నవల 'నీలంపు రాశి. బ్రిటిష్ వారు వృద్ధి చేసి న నీలి పంటను ఇతివృత్తంగా చేసుకొని రాసిన నవల ఇది. 1830- 70 వరకు చరిత్ర సంఘటనలను ఆధారంగా బ్రిటిష్ ఇండియాలో రాజకీయ, వ్యవసాయ మార్పులను మిక్కిలి నాటకీయంగా, హృద్యంగా తీర్చిదిద్దిన విధానం చాలా ముచ్చట గొలిపిస్తుంది.బెంగాల్ నేటివ్ రచయిత శిశిరుడు ఓడ ప్రయాణం ద్వారా దండుబాటకు చేరుకోవడంతో నవల ప్రారంభమవుతుంది. దండుబాటలో రాబిన్సన్ అనే బ్రిటిష్ వ్యాపార సామ్రాజ్యానికి అధినేత జార్జ్. అతని కుమారుడు హ్యారీ.. ఒక విధంగా ఈ నవలా నాయకుడు అతడే. అతడితోపాటు ఇంగ్లాండ్లో చదువుకుని బ్రిటిష్ ఇండియాలో మద్రాస్ ప్రెసిడెన్సీకి పరిపాలన అధికారిగా వచ్చిన %ఖ%రష్ట్రశ్రీవవ. వీరి అధీనంలో ఉన్న ఒక గ్రామంలో సాంబశివుడి కుటుంబం, సాంబశివుడు ద్వారా హ్యారీ నీలి పంటను వ్యాప్తి చేసిన విధానం ఒక పక్కబీ తూర్పు బెంగాల్లో నీలి పంటపై రైతులు తిరగబడే విధానం.. దానికి వారు ఎదుర్కొన్న శిక్షలు.. ప్రజలను జాగృతం చేసే నాటకాలు రావడం, వాటిని ఫాదర్ ఫ్రాన్సిస్ లాంటి పాస్టర్లు సహాయ సహకారాలు అందించడం.. ఇదీ సూక్ష్మంగా ఇతివృత్తం.బ్రిటిష్ కుటుంబాలు భారతదేశంలో తమ సంస్కృతిని విడవకుండా ఎలా జీవించేవి, వారి అభిరుచులు ఎలా ఉండేవి? ఈ నవల్లో చూడొచ్చు. ఇది నీలి పంటకు సంబంధించిన కథ కాబట్టి లూయిసా పాత్ర ద్వారా ఇక్కడి చేనేత అద్దకాల మాదిరి ప్రతులను సేకరించి స్క్రాచ్ బుక్కుగా తీర్చిదిద్దడం.. అలాంటి సరదా పనులు కూడా భవిష్యత్తులో బ్రిటీష్ వాణిజ్యానికి, భారతదేశ మార్కెట్‌ను అవగతం చేసుకోవడానికి ఉపయోగపడిన విధానం కథలో అంతర్లీనంగా వివరిస్తుంది ఈ నవల. భారతీయ రైతు కుటుంబాలు ఒకే మాట మీద ఉండే విధానం.. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ.., బ్రిటిష్ రాజ్ ద్వారా నూతన పోకడలను ఆస్వాదించి తమకు ఆపాదించుకునే వ్యక్తులకు ఉదాహరణగా సాంబశివుడు, పార్వతి పాత్రలను తీర్చిదిద్దే విధానం.. బ్రిటిష్ మాయలో పడకండి అని చివరి వరకు హెచ్చరించి జాతీయోద్యమ ఆలోచనలను రగుల్గొల్పిన చలపతి పాత్ర పాఠకులను ఆకట్టుకుంటాయి.భారతీయ సాంప్రదాయ చేతివృత్తికి ప్రతినిధి నీలారి కనకయ్య పాత్ర. తన తాత ముత్తాతల నుంచి కళాత్మకంగా నేర్చుకున్న నీలిపంటను భరిణలకెత్తిన విధానం,. అది వస్త్రంపై అందమైన అద్దకంగా మలిచిన తీరు, నీలారి కనకయ్య వేరే పాత్రకు చెప్పినా చదువుతున్న మనలను ఆయన కుటీర పరిశ్రమలోకి తీసుకు వెళ్లి, ఆయనే మనకు చెపుతున్నాడా అన్నంత హృద్యంగా సాగుతుంది. ఇండిగో ప్లాంట్ల చేతిలో ఈ చేతి వృత్తుల వ్యవస్థ ఎలా చిన్నాభిన్నమైందో చూపడం మన హృదయాన్ని మెలి పెడుతుంది.తూర్పు బెంగాల్ ప్రాంతంలో ఒక నేటివ్ రచయిత రాసిన 'నీలార్ణవం' నాటకం అనువాదం ద్వారా బ్రిటిష్ రాజ్ కోర్టులో నిలబడ్డ ఫాదర్ ఫ్రాన్సిస్. మతవ్యాప్తికి వచ్చిన బ్రిటిష్ పాస్టర్లు భారతీయుల్లో అక్షర జ్ఞానాన్ని పెంచి, మంచి చెడులను నింపిన వారికి ప్రతీకగా ఫాదర్ ఫ్రాన్సిస్ పాత్రను ఉదాహరణగా చెప్పవచ్చు. ఇంగ్లాండ్ నుంచి బయలుదేరిన ఓడలు ప్రతి 500 టన్నులకు ఒక పాస్టర్‌ని తీసుకువెళ్లాలి అనే నిబంధన ఉందంట. "మీ వారి ప్రవర్తనను బట్టి, వారి జీవన విధానాలను బట్టి, మీ మతాన్ని అంచనా వేస్తాం, మీ మత గ్రంథాలతో కాదు" అనే భారతీయుల ఆలోచనను అనుసరించి, పాస్టర్లు ధర్మాన్ని బోధిస్తే అది తమ వ్యాపారానికి ఎక్కడ అడ్డుకట్ట అవుతుందో అని 499 టన్నుల సరుకు మాత్రమే ఓడల్లో పంపించేవారు బ్రిటిష్ వర్తకులు. ఈ విషయాన్ని ఈ నవల ఎంత నాటకీయంగా చర్చించిందో..బ్రిటిష్ రాజ్‌లో బ్రిటిష్ ఉద్యోగుల కోసం 'కాంట్రాక్ట్ వైఫ్ సిస్టం' దానికి ప్రతిఫలంగా జూలియా లాంటి బిడ్డలు.. అటు బ్రిటిష్ వాళ్లకు చెందక, ఇటు భారత సంతతికి చెందక మధ్యన నలిగిపోయే వ్యక్తులకు ప్రతీకలు ఈ జూలియాలు. అలాగే బ్రిటిష్ పురటాళ్ళు తమ బిడ్డలకు తగినంత పాలు ఇవ్వలేక, భారతీయ స్త్రీలను తమ బిడ్డలకు పాలిచ్చే దాదులుగా వాడుకునే విధానం, అందులో వారి భయాందోళనలు%ౌ% దీనికోసం బ్రిటిష్ రాణి గారి యాక్ట్.. ఇలాంటి సూక్ష్మమైన విషయాలను కూడా ఈ నవల చర్చించింది."ప్రకృతితో సంభాషిస్తూ ఉండాలి. అదే నేర్పుతుంది అన్ని కిటుకులనూ" అంటూ శాస్త్రవేత్తలు ప్రయోగశాలలో కాదు ప్రకృతి పరిశీలనలలోనే పుడతారు" అంటూ హ్యారి పాత్ర ద్వారా నీలిపంట రహస్యాలను వెలికి తీసే క్రమంలో రచయిత్రి నీలి పంట శాస్త్రజ్ఞురాలవుతారు. వీటిని వివరించే క్రమంలో, మన చుట్టూ ఉన్న పనుల్లో ఎంత శాస్త్రీయత దాగి ఉందో అర్థమయ్యాక ఒకింత పులకింతకు గురవుతాం.పుస్తకం పేరు నీలంపు రాశి. ప్రతి పుటలోపూ నీలి పదాన్ని విడిచిపెట్టకుండా పాఠకులకు నీలంపై ఉన్న సమస్త జ్ఞానాన్ని అందిస్తారు రచయిత్రి. సముద్రంలో, ఆకాశంలో, ఇంద్రధనస్సులో, పక్షులలో ఇలా ప్రకృతిలో ఉన్న నీలిరంగును సందర్భానుసారంగా, మిక్కిలి సౌందర్యాత్మకంగా వివరిస్తారు. నవల సార్థక నామధేయి.రచయిత్రి సాంప్రదాయ రైతు పక్షపాతి. అతడు లేకపోతే ఈ జీవకోటికి ఆహారం లేదన్న ఆరాధన భావం మనకు ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. పుల్లయ్య కట్ట పులికాట్‌గా రూపాంతరం చెందడం వంటి ఎన్నో పదాల యొక్క పూర్వ నామాలు ఈ నవల వెలికి తీసింది. ఈ రచయిత్రి తెలుగు పదాలను ఎంత ఆత్మీయంగా వాడారో, పుస్తకంలో ఈ రచయిత్రి వాడిన శైలి చదివితే, తెలుగు భాషలో ఉన్న సౌందర్యం మరొక్కమారు ఎరుకలోకి వస్తుంది. రచయిత్రి ఎన్ని విషయాలను సేకరించారో, నవలలో ఉండే ప్రాంతాలను ఎంత సూక్ష్మంగా పరిశీలించారో ప్రతి పుటలోనూ మనకు కనిపిస్తుంది. తను తెలుసుకున్న ప్రతి విషయం నవలలో మిక్కిలి నాటకీయంగా, సౌందర్యాత్మకంగా నిక్షిప్తం చేయడానికి ప్రయత్నించారు. ఆ ప్రయత్నంలో పాఠకుడు కొన్నిచోట్ల మిక్కిలి శ్రద్ధతో, ఏకాగ్రతగా చదవ వలసిన అవసరం ఏర్పడింది. ఈ నవలలో వెతుకుదామన్నా చిన్న అక్షర దోషం కనిపించదు. ఆనాటి చారిత్రక సాక్ష్యాలుగా ఉన్న బొమ్మలు సందర్భానుసారం ఈ పుస్తకంలో నిక్షిప్తం చేశారు. ఎంతో శ్రమదమాదులుకోర్చి రాసిన ఈ నవలను తెలుగు భాష సంస్కృతి ఆరాధకులందరూ చదవదగ్గది.

రోడ్డు ప్రమాదంలో

# గుర్తు తెలియని వ్యక్తి మృతి

**మృదహాన్ని గుర్తిస్తే సమాచారం తెలపాలన్న వన్ టౌన్ సిఐ సుబ్బారావు**

**మృతదేహం ఏరియా వైద్యశాలకు తరలింపు**



చీరాల : రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చీరాల కారంచేడు రహదారిలోని ప్రైడ్ స్కూల్ సమీపంలో సోమవారం వేకువన జరిగింది. ఒకటవ పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పర్చూరు నుండి చీరాల వైపుకు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న గుర్తుతెలియని వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురయ్యాడన్నారు. ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో అక్కడకక్కడే మృతి చెందాడన్నారు. అయితే ప్రమాదం వేకువ జామున జరగడంతో తన ద్విచక్ర వాహనం పైన ప్రమాదం జరిగిందా లేక మరేదైనా వాహనం ఢీ కొట్టిందా అన్న విషయాలు తెలియ రాలేదు. సమాచారం అందుకున్న వన్ టౌన్ పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని మృతదేహాన్ని చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతుడు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం నెంబర్ AP12L8048 గాను గుర్తించారు. అయితే మృతహాన్ని ఎవరైనా గుర్తిస్తే వెంటనే ఒకటవ పట్టణ సీఐ నెంబర్ ను 91211 02141 సంప్రదించలని వారు కోరారు.మృతుడు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

జననినాదం

# కరోనా నుంచి కోలుకోని మెట్రో...



హైదరాబాద్,: హైదరాబాద్ నగర ప్రజల నుంచి విశేషమైన ఆదరణ పొందినప్పటికీ.. మెట్రో రైల్ ఆర్థికంగా కుదేలవ్వడానికి అనేక కారణాలు ఉన్నాయి. 2020-21 మధ్య ప్రపంచాన్ని వణికించిన కోవిడ్-19 మహమ్మారి సమయంలో విధించిన లాక్‌డౌన్ కారణంగా దాదాపు ఒక సంవత్సరం పాటు మెట్రో సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ఆ సమయంలో ప్రయాణికుల రాకపోకలు పూర్తిగా స్తంభించడంతో ఆదాయం భారీగా పడిపోయింది.మరోవైపు.. మెట్రో ప్రాజెక్ట్ కోసం తీసుకున్న భారీ రుణాల చెల్లింపుల భారం సంస్థపై తీవ్రంగా ఉంది. వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి తీసుకున్న రుణాలకు అధిక వడ్డీలు చెల్లించాల్సి రావడంతో ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింది. ప్రయాణికుల సంఖ్య కోవిడ్ ముందు స్థాయికి చేరుకోవడానికి దాదాపు రెండేళ్లు పట్టడం కూడా నష్టాలకు ఒక ప్రధాన కారణం. ఈ అంశాలన్నీ కలిసి మెట్రోకు రూ. 4,828.55 కోట్ల నష్టం వాటిల్లిందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. గతేడాది మెట్రో తన కొన్ని ఆస్తులను తాకట్టు పెట్టడం ద్వారా కొంతమేరకు ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడానికి ప్రయత్నించింది.టికెట్ల విక్రయం.. ప్రకటనల ద్వారా మెట్రో సుమారు రూ.1400 కోట్ల ఆదాయం పొందినప్పటికీ.. చెల్లించాల్సిన అధిక వడ్డీలు ఈ ఆదాయాన్ని మించి పోతున్నాయి. దీంతో మెట్రో నిరంతరం భారీ నష్టాల్లో కూరుకుపో తోంది. భవిష్యత్తులో ఈ ఆర్థిక సంక్షోభం నుంచి హైదరాబాద్ మెట్రో ఎలా బయటపడుతుందో చూడాల్సి ఉంది. ప్రభుత్వం లేదా ఎల్ అండ్ టీ సంస్థ నుంచి ఎలాంటి సహాయం అందుతుందో వేచి చూడాలి. ఈ నేపథ్యంలోనే.. మెట్రో టికెట్ ధరలు పెంచనున్నారన్న వార్తలు వైరల్ అవుతుండగా.. అలా అయినా నష్టాలను కొంతమేర పూడ్చొచ్చన్న ఆలోచన చేస్తున్నట్టుగా సమాచారం.

# మెట్ పల్లి లో తిరునక్షత్ర జయంతి వేడుకలు



మెట్ పల్లి ఏప్రిల్ 28: మెట్ పల్లి పట్టణంలో శ్రీమద్ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, స్వర్ణకార సంఘంలో శ్రీమద్ భగవద్ రామానుజాచార్యుల ప్రియ శిష్యులైన ఆంధ్ర పరిపూర్ణాచార్యుల (వడగనంబి) తిరునక్షేత్ర జయంతి మహొత్సవము, వడగనంబి శిష్యులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి వడగనంబి సమాశ్రయాణలపీఠాధిపతి కుమారం సీతారామశాస్త్రి ముఖ్య అతిథిగా విచ్చేయగా,వారిని సభ్యులు ఘనంగా సన్మానించారు. వారు ప్రవచనం లో సనాతన ధర్మం గూర్చి, ఆచార్యుల సంబంధం గూర్చి, మానవ జన్మకు, ప్రతి మనిషికి గురువు అవసరం అని సూచించారు. దాని ద్వారానే పరమపద యోగం లభిస్తుందని, గురువు ఉంటేనే మోక్షం సాధ్యమని ప్రవచించినారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వడగనంబి పీఠం అధ్యక్షులు ఇల్లందుల కృష్ణమాచారి మరియు శ్రీపాద రంగయ్య, గన్నారం నరసింహాచారి, గన్నారం బట్టల నరసింహ చారి , తొగిటి ఎంబేరుమానరు , ఇల్లెందుల రమేష్, మనుమయ సంఘ అధ్యక్షుడు మురళి, ఈశ్వర్, నాంపల్లి మారుతి, నిర్మల్ శ్రీనివాస్, లక్ష్మణ్ , శివానందం, కొల్లెపు శ్రీనివాస్, గంప శ్రీనివాస్, వైష్ణవ సంప్రదాయ భక్తులు, మనుమయ స్వర్ణకార సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా నిలుస్తున్న
# రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
### -అనారోగ్య బాధితులకు మంత్రి భరోసా
### -4 లక్షల ఎల్ఓసి పత్రాల అందజేత



మంథని ప్రతినిధి,ఏప్రిల్ 28: పేద ప్రజలకు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అండగా నిలుస్తు అనారోగ్య బాధితులకు భరోసా కల్పిస్తున్నారు. మంథని మండలంలోని సూరయ్యపల్లి గ్రామానికి చెందిన పనటి హిమబిందు (చందుపట్ల రత్నాకర్ రెడ్డి) అనారోగ్య వైద్య చికిత్సకు సంబంధించి ఎం ఎన్ జె ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతు సహాయం కొరకు తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను సంప్రదించగా వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 4 లక్షల ఎల్ఓసి మంజూరు చేయించారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు సోమవారం వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్ఓసి పత్రాలను అందజేశారు. 4 లక్షల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కు హిమబిందు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# కూచిపూడికి వన్నె వేదాంతం రాధేశ్యామ్



కూచిపూడి నాట్యమంటేనే వైవిధ్యభరితం. అందులో నృత్యరీతులు హృద్యంగా సాగుతుంటాయి. సంగీతానికి తోడు సాహిత్యంతో కూడిన పాటలు సాగుతుంటే గజ్జె కట్టిన కళాకారులు తాండవమాడతారు. అలాంటి కళాకారుడిగా రాధేశ్యామ్ స్టేజ్ ఎక్కితే నృత్యంతో ఎవరైనా నృత్యంలో లీనమై పరవశించాల్సిందే. నృత్యరీతులు, హావభావాలు, ఔరా అనిపించాల్సిందే. సౌందర్యవంతమైన రూపంతో ప్రదర్శనలు, నట్వాంగంతో హావభావాలు, విభిన్నమైన పాత్రలను పోషించి అలరించారు. ఐదు దశాబ్దాలుగా ఆయన కూచిపూడి కళను భావితరాలకు అందిస్తూ వేలాదిమంది కళాకారులను తీర్చిదిద్దారు. ఆయన వద్ద శిష్యరికం చేసిన వారు నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరపున అవార్డులను సైతం కైవసం చేసుకుంటున్నారు. ఆయన అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా అత్యున్నత పురస్కారాన్ని అందుకున్నారు.వేదాంతం రాధేశ్యామ్ కృష్ణాజిల్లా మొవ్వ మండలం కూచిపూడిలో వేదాంతం సూర్యనారాయణ, సత్యవతమ్మ దంపతులకు జన్మిచారు. చిన్న వయసులోనే కూచిపూడి నృత్యాన్ని కుటుంబ వారసత్వంగా తీసుకున్నారు. వేదాంతం పార్వతీశం, వేదాంతం సీతారామశాస్త్రి, వెంపటి పెద్ద సత్యం, వెంపటి చినసత్యం, పివిజి కృష్ణ శర్మ, వై.సీతారామాంజనేయులు, భాగవతుల సత్య సుందర రామశాస్త్రి, బొక్కా కుమార స్వామి, వేదాంతం సత్యనారాయణ శర్మ, సినీ నృత్యదర్శకులు పసుమర్తి కృష్ణమూర్తిల వద్ద నాట్య, నృత్యరీతులను నేర్చుకున్నారు. నాగార్జున యూనివర్శిటీ ద్వారా ఎంఎ తెలుగు పూర్తిచేశారు. అనంతరం హిందీ, సంస్కృత భాషల్లోనూ ప్రవీణులయ్యారు. ఆగిరిపల్లిలో తెలుగు భాషా ప్రవీణ ఆరేళ్లు, ప్రొద్దుటూరులో ఏడాదిపాటు తెలుగు పండిట్ ట్రైనింగ్ పూర్తిచేశారు. కూచిపూడి నృత్యంలో డిప్లమో (ఆనర్స్) పొందారు. తొలుత పామర్రులో తెలుగు ఉపాధ్యాయులుగా రెండేళ్లపాటు పనిచేశారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం కూచిపూడి శ్రీ సిద్ధేంధ్ర కళాశాలలో రాష్ట్రప్రభుత్వం తరపున కళాశాల ప్రారంభం కావటంతో అక్కడ మొదట్లో నృత్య అధ్యాపకునిగా చేరి ఎందరినో ఈ కళలో ప్రోత్సహించి నిపుణులుగా తయారుచేశారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా కూడా వ్యవహరించారు. ఆట, పాట, మాట, పద్యం వంటి కళల్లో శిక్షణ ఇచ్చారు. స్త్రీ, పురుష వేషాలను ధరించి పాటలు పాడుతూ సందర్భానుసారంగా నృత్యరీతులు పాటిస్తూ కళారూపాల ప్రదర్శనలు ఇవ్వటంలో ఆయన దిట్ట. కువైట్, సింగపూర్, యుఎస్ఎ తదితర ప్రాంతాల్లో నృత్య ప్రదర్శనలకు దర్శకత్వం వహించటమే కాకుండా తనే అనేక ప్రదర్శనల్లో నర్తించటం, కొన్నింటికి న్యాయనిర్ణేతగా కూడా వ్యవహరించారు. అనతికాలంలోనే అసాధారణ కూచిపూడి కళాకారుడిగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు.

కర్నాటక రాష్ట్రప్రభుత్వం ఆయన్ను కూచిపూడి టెక్ట్‌బుక్ కమిటీకి చైర్మన్‌గా నియమించింది. 2000లకుపైగా నృత్య ప్రదర్శనలు ఇచ్చి ఆయన ప్రేక్షకులను మంత్రముగ్దులను చేశారు. ఆయన నాట్య కళాకా రుడే కాకుండా స్వతహాగా నృత్యరీతులపై పాటలు పాడటంలో దిట్ట. నృత్యరీతులతోప్రేక్షకులను సమ్మోహనం చేయటం ఆయనకున్న సహజ నైపుణ్యం. చక్కటి వాక్చాతుర్యం, నృత్యరీతుల్లోస్పష్టతఆద్యంతం తొణికి చలాడుతుంటాయి. దేశ విదేశాల్లో జరిగిన నృత్య ప్రదర్శనల్లో ఆయన స్వయంగా నాట్యరీతులను ఆచరించటంతోపాటుగా తన శిష్యులతో ఇచ్చిన ప్రదర్శనలు సైతం గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నిలిచాయి.

**నిరంతరం కళామతల్లి సేవలోనే:** ఉద్యోగ విరమణ తర్వాత నుంచి తన ఇంటి వద్దే 'కూచిపూడి నాట్య శిల్పారామం' ఏర్పాటుచేసి ఔత్సాహికులకు శిక్షణ ఇస్తున్నారు. విజయవాడ ఆలిండియా రేడియోకు కమిటీ సభ్యులుగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ సృజనాత్మకశాఖ, సాంస్కృతిక శాఖ ద్వారా ఉగాది పురస్కారాల ఎంపిక కమిటీలో సభ్యులుగా పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సాంస్కృతిక చైర్మన్ ఛాంబర్‌లో సబ్‌కమిటీ సభ్యులుగా కూడా పనిచేశారు. హైదరాబాద్‌లోని కేంద్రీయ విశ్వవిద్యాలయంలో గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేశారు. నృత్య పోటీల్లో న్యాయనిర్ణేతగా పలు యూనివర్శిటీలు ఆహ్వానిస్తున్నాయి.

**పోషించిన పాత్రలివే:** ఛండాలిక నృత్య నాటకంలో బౌద్ధ బిక్షువు, క్షీర సాగర మథనంలో అప్సరస శుక్రాచార్య, నట్వాంగం. హరవిలాపంలో ప్రమధుడు, ప్రహ్లాద నాటకంలో ప్రహ్లాదుడు, నిర్వాహక సూత్రధారి, హిరణ్య కశ్యప, ఉషా పరిణయంలో చిత్రలేఖ, సూత్రధారి, శ్రీకృష్ణ పారిజాతంలో నారదుడు, రుక్మిణీ కళ్యాణంలో అగ్ని జ్యోతన, శ్రీనివాస కళ్యాణంలో రుషి సుఖ మహర్షి, గొల్లవాడు, గొల్ల కలాపంలో గొల్లభామ, సూత్రధారిలో సోమయాజి, శ్రీకృష్ణ విజయంలో సూత్రధారి, భామాకలాపంలో భామ, శ్రీకృష్ణుడు, మాధవి, విప్రనారాయణలో కావేరీ, అర్చకస్వామి తిలోత్తమలో రాజు సుంద, పార్వతీకళ్యాణంలో పార్వతి, సూత్రధారి వంటి పాత్రలను పోషించారు. నాట్యము, నృత్తము, నృత్యం వ్యస్త నృత్యాంశాలు చేయిస్తూ ప్రోత్సహిస్తున్నారు. 'కూచిపూడి భాగవతుల చరిత్ర పుటలు' అనే పుస్తకాన్ని ఆయన రచించారు. సిద్దేంధ్ర యోగిపై టెలీఫిల్మ్‌ను తీయగా అందులో సూత్రధారి వేషంలో అలరించారు. ఆయన ప్రతిభను గుర్తించిన దూరదర్శన్ సంస్థ ప్రతినిధులు ఎటాప్ హోల్డర్‌గా ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వ హంస అవార్డు, కేంద్ర సంగీత నాటక అవార్డు, అకాడమీ ఆఫ్ యూనివర్శల్ గ్లోబల్ పీస్ ద్వారా గౌరవ డాక్టరేట్ పొందారు. 'కూచిపూడిలో సూత్రధారీ విధానం (యువ హాస్యకారి)'పై రెండేళ్లపాటు ఫెలోషిప్ (తంజావూరు) చేశారు.

# ఎండ దెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి




కమాన్ పూర్ ఏప్రిల్ 28: సింగరేణి సంస్థ ఆర్ జి త్రీ పరిధిలోని ఓ సిపి టు లో డాక్టర్ పద్మ ఆధ్వర్యంలో జరిగిన కార్మికుల సమావేశంలో వేసవి కాలం లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. అనంతరం వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంలో పని ప్రాంతంలో ఎండ ఎక్కువగా ఉంటుంది కాబట్టి వడదెబ్బ నుంచి మిమ్మల్ని మీరు పూర్తిగా సురక్షితంగా కాపాడుకోవడానికి శరీరం ఎక్కువగా అలసిపోకుండా చూసుకోండి. ఇంటి నుంచి బయలుదేరే ముందు ఒక గ్లాసు నిమ్మరసం, చల్లని పాలు, మజ్జిగ లేదా లస్సీని తీసుకోండి. తల, చెవులను కప్పే విధంగా కట్టుకోవాలి. వాటర్ బాటిల్ మీ దగ్గర పెట్టుకోండి. ఈ నీళ్లలో కాస్త కంపెనీ ఇచ్చే గ్లూకోస్ పౌడర్ కలుపుకోవాలి, కొన్ని చుక్కల నిమ్మరసం కలిపితే మంచిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ రామిడ్ల మనోహర్, ప్రాజెక్ట్ ఆఫీస్ వెంకటరమణ,మైన్ మేనేజర్ రామారావు,సేఫ్టీ ఆఫీసర్ ఆసిఫ్, సంక్షేమ అధికారి మురళీ,ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు : తహసీల్దార్ రజినీకుమారి




రామాయంపేట, ఏప్రిల్ 28 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన వరి ధాన్యాన్ని వెంటవెంటనే లారీల్లో రైస్ మిల్లులకు తరలించాలని రామాయంపేట తహసీల్దార్ రజినీకుమారి ఆదేశించారు. తహసీల్దార్ ఇవాళ రామాయంపేట పట్టణంతోపాటు డి ధర్మారం తదితర గ్రామాలలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి అక్కడ ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. రైతులు ధాన్యం మంచి మ్యాచర్ వచ్చేలా వడ్లను ఎండబెట్టాలన్నారు. వడ్లు మంచిగా ఎండితేనే మ్యాచర్ వచ్చి రైతులకు గిట్టుబాటు ధర వస్తుందన్నారు. కేంద్రాల్లో ఉన్న సిబ్బంది ఇక్కడే ఉండి రైతులకు టార్పాలిన్లు, బ్యాగులను అందజేయాలని ఆదేశించారు. బ్యాగులను నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు లారీలలో తరలించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తహసీల్దార్ రజినీకుమారి పేర్కొన్నారు.

# భారత్ సమ్మిట్‌లో ఇండియా మ్యాప్‌ని అలా?

## రేవంత్ సర్కారు కొత్త తలనొప్పి


హైదరాబాద్, ఏప్రిల్ 28: జమ్మూ కాశ్మీర్‌లో పహల్గామ్‌లో జరిగిన మారణహోమంపై దేశమంతా రగిలిపోతున్న వేళ.. తెలంగాణ కాంగ్రెస్ మరో వివాదంలో చిక్కుకుంది. 'గ్లోబల్ జస్టిస్ అందించడమే ప్రధాన లక్ష్యం' అనే ఇతివృత్తంతో హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా ఏప్రిల్ 25నుంచి ఏప్రిల్ 26 వరకు "భారత్ సమ్మిట్ 2025" నిర్వహిస్తుండగా.. సుమారు 100 దేశాల నుంచి 450 మంది విదేశీ ప్రతినిధులు పాల్గొంటున్న ఈ సమ్మిట్‌లో.. ఏర్పాటు చేసిన భారతదేశ చిత్ర పటం తప్పుగా ఉండటం ఇప్పుడు సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. భారత సమ్మిట్‌లో పాల్గొన్న ఫొటోలను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేయగా.. ఈ వివాదం చెలరేగింది. రాజగోపాల్ రెడ్డి ఫొటోల్లో దూరంగా ఓ ఇండియా చిత్రం కనిపిస్తుండగా అందులో జమ్మూ కాశ్మీర్‌ను పూర్తిగా ముద్రించనట్టుగా కనిపిస్తోంది. దీంతో.. ఒక్కసారిగా వివాదం చెలరే గింది. బీజేపీ నేతలే కాకుండా చాలా మంది నెటిజన్లు.. ఈ విషయంపై తీవ్ర స్థాయిలో విమర్శలతో విరుచుకుపడ్డారు. ఈ పరిణామంతో కాసేపటికే ఆ పోస్ట్‌ని రాజగోపాల్ రెడ్డి డిలీట్ చేశారు.అయినప్పటికీ.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పోస్ట్ చేసిన ఫొటోలను స్క్రీన్ షాట్ తీసిన.. బీజేపీ నేతలు, కార్యకర్తలు సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ రచ్చ చేశారు. ఇది కాంగ్రెస్ పార్టీ దేశద్రోహి, ప్రజావ్యతిరేక స్వభావాన్ని బహిర్గతం చేసే ఓ క్లాసిక్ ఉదాహరణ అని బీజేపీ నేతలు ఆరోపిస్తూ.. పోస్టులు పెడుతున్నారు. ఈ మేరకు బీజేపీ తెలంగాణ అఫీషియల్ ఖాతాలో స్క్రీన్ షాట్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యాఖ్యలు పోస్టు చేశారు. తెలంగాణ ప్రజల పన్నుల నుంచి వచ్చిన ప్రభుత్వ నిధులను వినియోగిస్తూ.. కేవలం కాంగ్రెస్ పార్టీ నేతలు మాత్రమే ఆహ్వానితులుగా సమ్మిట్‌ను నిర్వహించారని ఆరోపించారు. ఇది కేవలం రాజకీయ నిర్లక్ష్యం మాత్రమే కాదు, ఇది దేశ ద్రోహం అని బీజేపీ తెలంగాణ అభివర్ణించారు.కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మ్యాప్‌లో లద్దాఖ్, పాక్ ఆక్రమిత కశ్మీర్ ను ఉద్దేశపూర్వకంగా తొలగించారని బీజేపీ తెలంగాణ మండిపడింది. ఇది ప్రపంచానికి చాలా ప్రమాదకరమైన, నీచమైన సందేశాన్ని పంపుతోందని నిప్పులు చెరిగింది. అంటే ఇవి ఇకపై భారత్‌లో భాగం కావని వారి ఉద్దేశమంటూ విమర్శించింది. ప్రజల పన్ను డబ్బులతో నిర్వహించిన ఈ కార్యక్రమం మన జవాన్ల త్యాగాలను అవమానించడం మాత్రమే కాకుండా, భారత దేశ సార్వభౌమాధికారాన్ని నేరుగా దెబ్బతీయడంగా బీజేపీ తెలంగాణ తీవ్ర స్థాయిలో దుయ్యబట్టింది. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు అన్ని రెడ్ లైన్స్ దాటి పోయిందని.. ఇది దేశద్రోహ చర్య అని స్పష్టంగా కనిపిస్తోందని బీజేపీ తెలంగాణ దుయ్యబట్టింది.కాంగ్రెస్ పార్టీ ఇలాంటి వివాదాల్లో చిక్కుకోవడం ఇది మొదటిసారి కాదు. గత ఏడాది డిసెంబర్‌లో కర్ణాటకలోని బెళగావిలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాల్లోనూ ఇదే తరహా వివాదం చోటుచేసుకుంది. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో భారత దేశ పటాన్ని కశ్మీర్, లేహ్ లేకుండా ముద్రించడం తీవ్ర విమర్శలకు దారితీసింది. బీజేపీ నాయకులు అప్పట్లో కాంగ్రెస్ పార్టీ కావాలనే దేశానికి వెన్నుపోటు పొడుస్తోందని తీవ్రంగా దుయ్యబట్టారు. ఇప్పుడు తాజాగా చోటుచేసుకున్న ఈ ఘటన కూడా అదే తరహా దేశద్రోహ చర్య అని బీజేపీ నేతలు అభిప్రాయపడు తున్నారు. ఈ ఘటనపై కాంగ్రెస్ పార్టీ వెంటనే స్పందించి వివరణ ఇవ్వాలని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్లు పెరుగుతున్నాయి. ఈ వ్యవహారం రానున్న రోజుల్లో రాజకీయంగా ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో వేచి చూడాలి.

# తంగేడు పువ్వు ఆరోగ్య ప్రయోజనాలు..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఏప్రిల్:28: తంగేడు చెట్లు ఎక్కువగా కొండ ప్రాంతాలలో ఉంటాయి. ఈ చెట్టుకు ఉండే పసుపు రంగు పూలు ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయి. ఈ చెట్టులో ఔషధ గుణాలు మెండుగా ఉంటాయి. ఇవి ఆరోగ్యాన్ని మెరుగుపరిచి అనేక అనారోగ్య సమస్యలకు దూరంగా ఉంచుతాయి. మరి ఈ చెట్టును ఏ విధంగా ఉపయోగిస్తే ఆరోగ్యానికి మంచి ఫలితాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. 1.మలబద్ధకం తగ్గుతుంది: తంగేడు ఆకుల పొడిని ఒక గ్లాసు గోరువెచ్చట నీటితో కలిపి ఉదయాన్నే తీసుకుంటే పేగులలో పేరుకుపోయిన మలం తేలికపడి మలవిసర్జన సాఫీగా జరుగుతుంది. కనుక మలబద్ధక సమస్యలతో బాధపడేవారు తంగేడు ఆకుల కషాయాన్ని తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. 2.అతిమూత్ర వ్యాధి సమస్యలు తగ్గుతాయి: కొందరిలో మూత్రం అధికంగా పోతుంటుంది. ఈ సమస్యను తగ్గించుకోవడానికి తంగేడు పూల పొడి బెల్లాన్ని సమాన భాగాలుగా తీసుకుని చూర్ణం తయారు చేసుకోవాలి. ఈ చూర్ణాన్ని ప్రతిరోజు సగం స్పూన్ చొప్పున తీసుకుంటే అతిమూత్ర వ్యాధి సమస్యలు తగ్గుతాయి. 3.నీళ్ల విరోచనాలు తగ్గుతాయి: ఒక గిన్నెలో రెండు గ్లాసుల నీళ్లు, తంగేడు చెట్టు వేర్లను వేసి బాగా మరిగించాలి. నీళ్లు బాగా మరిగిన తరువాత స్టవ్ ఆఫ్ చేసుకుని వడగట్టుకుని గోరువెచ్చగా ఉన్నప్పుడు తాగాలి. ఇలా ఈ చెట్టు వేర్లతో చేసుకునే కషాయం నీళ్ల విరోచనాలను తగ్గించడానికి చక్కగా పనిచేస్తుంది. 4.మధుమేహం అదుపులో ఉంటుంది: తంగేడు పూల కషాయం మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. ఇందుకోసం ఒక గిన్నెలో రెండు గ్లాసుల నీళ్లు, తంగేడు పువ్వులు ఒక స్పూన్ నల్ల వక్కల పొడి వేసి బాగా మరిగించాలి. ఈ నీటిని వడగట్టుకుని తాగాలి. ఇలా క్రమం తప్పకుండా నెల రోజుల పాటు తాగితే మధుమేహం అదుపులో ఉంటుంది.

# విద్యా కుసుమాలు!



'ఎదగడానికెందుకురా తొందరా–ఎదర బతుకంతా చిందర వందరా..' అంటారు ఒక సినీ గీతంలో ఆరుద్ర. విద్యార్థి దశలో ఎదుర్కొనే పరీక్షలు, వాటిని అధిగమించడానికి పడే తిప్పలు.. వేసే తెల్లమొఖాలను కూడా ఈ పాటలో ఆయన ప్రస్తావిస్తారు. 'మ్యాటనీ ఆట ఉంది. బోటనీ పాఠముంది.. సోదరా, ఏది బెస్టురా.?.. అంటే 'ఉందిగా సెప్టెంబర్..మార్చిపైనా..' అంటూ వాయిదా పద్ధతులను తలచుకునే తరం కూడా మారింది. ఇప్పటి విద్యార్థులకు పరీక్షలు వాటి ఫలితాలు జీవన్మరణ సమస్యలుగా మారాయి. నూటికి నూరు శాతం మార్కులు, అత్యుత్తమ ర్యాంకులు కొలబద్దలుగా నిలిచాయి. పోటీ ప్రపంచపు తూకపు రాళ్లలో ఒక్క గ్రాము అటు ఇటూ అయినా విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల తరువాత నలుగురు, ఇంటర్మీడియట్ ఫలితాల తరువాత ఇద్దరు ఆత్మహత్యలకు పాల్పడినట్లు వచ్చిన వార్తలే నిదర్శనం. వెలుగు చూడనివి ఇంకొన్ని ఉండవచ్చు. ఒక అధ్యయనం ప్రకారం రాష్ట్రంలో ప్రతిరోజూ ఒక విద్యార్థి బలవన్మర ణం పాలవుతున్నాడు. వీరిలో అత్యధికులు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు చెందిన వారేనన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్.సి.ఆర్.బి) గణాంకాల ప్రకారం 2014 నుండి 2022 వరకు రాష్ట్రంలో 3,690 మంది విద్యార్థులు (వీరిలో 1,609 మంది బాలికలు) అర్థాంతరంగా జీవితా లను ముగించారు. ఈ ఎనిమిదేళ్ల కాలంలో కారణాలు ఏవైనా విద్యా ర్థుల ఆత్మహత్యలు 72 శాతం రాష్ట్రంలో పెరిగాయి. ఇటీవల పాత్రికే యులు ఇదే విషయాన్ని విద్యాశాఖ మంత్రి లోకేష్‌తో ప్రస్తావించగా, విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్న విషయాన్ని అంగీకరిస్తూనే 'దానికో ప్యాట్రన్ (పద్ధతి) లేదని చెప్పారు. విద్యావ్యవస్థకు దాపురించిన ఈ దుస్థితికి కారణాలను ఆయన చెప్పలేదు.

'డబ్బుకు లేదే సిగ్గు, ఎగ్గు, న్యాయం.. అదుంటే ఏ పనైనా ఖాయం' అని ఒక సినీ కవి రాస్తారు. ఉదారవాద ఆర్థిక సంస్కరణల యుగంలో అన్నింటికి డబ్బే కొలబద్ద! హద్దుల్లేని పెట్టుబడి లాభాల వేటలో ఖండాంతరాలు దాటి పరుగులు తీస్తుంటే, విద్య, వైద్యం, గౌరవప్రదమైన జీవితం వంటి కనీస అవసరాలు సామాన్యులకు ఎండమావులుగా మారుతున్నాయి. వాటి కోసమే తల్లిదండ్రులు తమ చిన్నారులను పరీక్షల, ర్యాంకుల ఎడారుల్లో పరుగులు పెట్టిస్తున్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పని చేసే ఉపాధ్యాయులు, అధ్యాపకులదీ ఇదే స్థితి. ఎప్పటికప్పుడు కొత్త ర్యాంకర్లను ఉత్పత్తి చేయకుంటే వేలాడుతున్న కత్తి వారి మెడమీద పడటం ఖాయం! ఈ భయోత్పాత స్థితే అభం, శుభం తెలియని పసిపిల్లలకు మరణశాసన మౌతోంది. ఈ పరిస్థితి మారాలంటే ప్రజల కనీస అవసరాలు తీర్చడా నికి ప్రభుత్వంపూచీ పడాలి. వాటిని ప్రాథమిక హక్కులుగా మార్చాలి. ఈ స్ఫూర్తిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లి, వారిని కదిలించే బాధ్యతను అభ్యుదయ శక్తులు తీసుకోవాలి. భవిష్యత్తు పట్ల భయంలేని సమాజంలోనే కదా వేల ఆలోచనలు వికసించేది! 'వేర్ ద మైండ్ ఈజ్ వితవుట్ ఫియర్' అంటారు విశ్వకవి రవీంద్రుడు!పుట్టగానే పరిమళించే పువ్వుల పక్కనే, ఒక్క పుట్టుకలోనే రెండు జన్మలెత్తి ఇంద్రధనస్సు రెక్కలు తొడుక్కున్న సీతాకోకచిలుకలు ఉంటాయి. ఆ సీతాకోకచిలుకలు లేకుంటే, వాటి కష్టమే లేకుంటే పువ్వులెక్కడీ జీవరాశి మనుగడ ఎక్కడీ ప్రకృతిలో ప్రతి జీవికి తనదైన ప్రత్యేక నైపుణ్యం ఉంటుంది. మనుషులకు, విద్యార్థులకూ అంతే! పాఠశాల దశలో అష్టకష్టాలు పడిన ఐన్‌స్టిన్, థామస్ అల్వా ఎడిసన్, మన భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్‌లు సాధించిన ఘనతలే దీనికి ఉదాహరణలు. 'కృషి ఉంటే మనుషులు రుషులు (మేధావులు) అవుతారు.. హా పురుషులవుతారు.. తరతరాలకు తరగని వెలుగవుతారు. ఇలవేలుపులౌతారు.' అంటే ఇదే! తమకు నచ్చిన అంశంపై విద్యార్థులు దృష్టి సారించాలి. పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలి. అందుకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వాల బాధ్యత! ఆ బాధ్యతను అవి నెరవేర్చకుంటే నిలదీయాలి. పిరికితనం మాని పోరాడాలి! 'అధ్యయనం.. పోరాటం! విద్యార్థి లోకపు నినాదంగా మారాలి! అప్పుడు మాత్రమే నిర్భీతితో విద్యా కుసుమాలు వికసిస్తాయి. యువతరం శిరమెత్తుతుంది. నవతరం గళం విప్పుతుంది.

# ఎండాకాలంలో చిన్న పిల్లలకు డీ హైడ్రేషన్



కొడిమ్యాల, ఏప్రిల్ 28: ఎండాకాలంలో వేసవి సెలవులు రావడంతో పిల్లలకు బయట ఆటలాడుతూ డీ హైడ్రెషన్ గురవుతున్నారు. శరీరంనుండినీరు ఎ క్కువగాపోవడంతోడీ హైడ్రేషన్ గురవుతుంటారు.శరీరం వణుకుతూ తిమ్మిర్లు రావడంతో మొదలవుతుంది , తలనొప్పి వస్తుంది.దీనితో వెంటనే లక్షణాలను గుర్తించి రోగిని నీడ కు తీసుకెళ్లి తడిగుడ్డతో ఒళ్ళు ను తుడుస్తూ చుట్టూ గుమికూడకుండా దూరంగా ఉండాలి ఎండాకాలం అరగంటకు ఒకసారి నీళ్లు,,లేదా కొబ్బరినీళ్లు, తరుబూజా, అరటి పండ్లు, పండ్లరసాలు తాగిస్తే పిల్లలు ఉపశమనం పొందుతారు. సాధ్యమైనంతవరకు ఎండలో తిరుగకుండా చూడాలి. ఇంట్లో ఆడుకునే ఆటలు పై దృష్టిసారించేలా చూడాలి.

# బాల బాలికలకు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు..



మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 28 : తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశానుసారం మెదక్ జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 10 గ్రామీణ ప్రాంతాల్లో 14 సంవత్సరాలలోపు బాల బాలికలకు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడా యువజన క్రీడాల అధికారి దామోదర్‌రెడ్డి తెలిపారు. మే 1వ తేదీనుంచి జూన్ 6వ తేది వరకు కొనసాగించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. శిక్షణ నిమిత్తం సీనియర్ వ్యాయమ ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులు స్వీకరించి అనుభవజ్ఞులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. శిక్షకుడికి రూ.5 వేల పారితోషికంతోపాటు క్రీడా సామాగ్రిఅందజేయడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ శిబిరాలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకునేలా తమ పిల్లలను క్రీడల్లోప్రోత్సహించాలని సూచించారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించే ప్రాంతాలివే..: 1. జడ్పీహెచ్‌ఎస్ ప్రగతి ధర్మారం, రామాయంపేట మండలం. 2. మోడల్ స్కూల్, చేగుంట. 3. తెలంగాణ క్రీడా ప్రాంగణం, మనోహరబాద్. 4. జడ్పీహెచ్‌ఎస్ ముస్లాపూర్, అల్లాదుర్గం మండలం. 5. జడ్పీహెచ్‌ఎస్ మదూర్, చిన్న శంకరంపేట. 6. జడ్పీహెచ్‌ఎస్, మసాయిపేట. 7. జడ్పీహెచ్‌ఎస్ బుజ్రంపేట్, కౌడిపల్లి. 8. జడ్పీహెచ్‌ఎస్ ఘనపూర్, తూప్రాన్ మండలం. 9. జడ్పీహెచ్‌ఎస్ గోమారం, శివ్వంపేట మండలం, 10. జడ్పీహెచ్‌ఎస్ కూచన్‌పల్లి, హావేళి ఘనపూర్ మండలం.

# నిషేధిత గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్



కమాన్ పూర్ ఏప్రిల్ 28. ప్రభుత్వ నిషేధిత గంజాయిని తరలిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు గోదావరిఖని ఏసీపి మడత రమేష్ తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు.పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం గుండారం గ్రామ శివారులోని రాజేందర్ నగర వద్ద ముగ్గురు వ్యక్తులు రెండు కిలోల గంజాయి తరలింపుకు సిద్ధంగా ఉన్న వారిని పక్క సమాచారం మేరకు కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ దాడి చేసి పట్టుకున్నారు. వివరాలు ప్రకారం ఇలా ఉన్నాయి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని చింతూరు మండల కేంద్రం చెందిన సవలం మల్లేష్ జగిత్యాల జిల్లా గుడిసెలపేట చెందిన అలక సందీప్ మధ్యల అరిసెలు ద్విచక్ర వాహనంపై రెండు కిలోల గంజాయిని ఓపెన్ ప్లాట్స్ వద్ద తరలించేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో పక్క సమాచారంతో ఎస్సై కొట్టే ప్రసాద్ తన సిబ్బందితో వెళ్లి ముగ్గురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద రెండు కిలోల గంజాయి ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఏసిపి తెలిపారు. అలాగే తమ తల్లిదండ్రులు పిల్లలను గంజాయికి మత్తుకు బానిస కాకుండా చూసుకునే బాధ్యత వారి కుటుంబ సభ్యులపై ఉందని ఏసీపి రమేష్ అన్నారు. కోల్ బెల్ట్ ప్రాంతంలో నిషేధిత గంజాయి పై ఉక్కు పాదం మోపడం జరుగుతోందని ఎప్పటికప్పుడు బస్టాండ్లలో రైల్వేస్టేషన్లో నిగా పెట్టి అనుమానాస్పద వ్యక్తులను తనిఖీ చేయడం జరుగుతుందని ఎసిపి గ్రామీణ ప్రాంతాల్లో పట్టణ ప్రాంతాల్లో ఎవరైనా గంజాయి అమ్మితే తమకు సమాచారం ఇస్తే తమ పేర్లను గోప్యంగా ఉస్తామని పేర్కొన్నారు.ఈ విలేకరుల సమావేశంలో గోదావరిఖని టూ టౌన్ సిఐ నక్క ప్రసాద్ రావు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# రికార్డు స్థాయిలో చింతచిగురు ధర



ఖమ్మం : చింతచిగురు తినాలన్న అభిరుచి ఉన్నవారు దాని ధర విని 'వామ్మో..' అంటున్నారు. ఖమ్మం నగరంలోని పాత పురపాలక సంఘం కార్యాలయం, రైతుబజార్ తదితర ప్రాంతాల్లో ఆదివారం కిలో చింతచిగురు రూ.వెయ్యి పలికింది. అంత ధరతో కొనుగోలు చేయలేక చాలా మంది వెనక్కి వెటల్లిపోయారు. సాధారణంగా కిలో చింతచిగురు రూ.400 నుంచి రూ.500 పలుకుతుంది. ఆదివారం మాత్రం రూ.వెయ్యి పలకడం గమనార్హం. సరైన వర్షాలు లేక చిగురు రావడం లేదని విక్రయదారులు చెబుతున్నారు.

# ఎస్సీ వర్గీకరణ ప్రకారమే రాజీవ్ యువ వికాసం యూనిట్లు మంజూరు చేయాలి

## మోదుగు జోగారావు



కొత్తగూడెంఏప్రిల్ 28 :ఎస్సీ వర్గీకరణ ప్రకారం రాజీవ్ యువ వికాసం యూనిట్లు మంజూరు చేయాలని మాదిగ జేఏసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ మోదుగు జోగారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో గ్రీవెన్స్ ప్రజావాణి కార్యక్రమం రద్దు కారణంగా ఇన్వార్డ్ ఇన్‌చార్జికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. జిల్లాలోని ఎస్సీలకు మంజూరైన 3,800 రాజీవ్ యువ వికాసం యూనిట్లలో ఎస్సీ వర్గీకరణ ప్రకారం గ్రూప్ 1కు–1%, గ్రూప్ 2కు–9%, గ్రూప్ 3కి –5% రిజర్వేషన్లలను మండలాల వారిగా అమలు చేయాలని, తద్వారా అందరికి న్యాయం జరుగుతుందని తెలిపారు. పారదర్శకంగా అర్హులను ఎంపిక చేసి యూనిట్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, కాలయాపన చేయకుండా రుణాలను మంజూరు చేయాలని కోరారు. అనేక మంది నిరుద్యోగులు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నారని, ఎటువంటి రాజకీయాలకు తావు లేకుండా నిజమైన లబ్దిదారులను ఎంపిక చేసి ఆర్థికంగా ఎదిగేందుకు దోహదం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో మాదిగ జేఏసీ.జిల్లా ప్రధాన కార్యదర్శి దేపంగి వెంకటరమణ, రాజేశ్, కిరణ్ పాల్గొన్నారు.

# ఘనం.. తీపీ వనం


## ఫలరాజు



వేదకాలం నుంచి మామిడి పండ్లు ఉన్నట్లు వర్ణనలున్నాయి. ఉగాది నాడు పూజలో మామిడి కాయ, ఇతర పదార్థాలతో చేసిన ఉగాది పచ్చడిని దేవుడికి నైవేద్యంగా నివేదిస్తాం. మామిడికాయ ఆకారం కళాకారులకు ఎంతో ఇష్టం! దుస్తుల మీద, నగలలో, తివాచీలపై, దుప్పట్ల మీద మామిడి పిందె డిజైన్లు తీర్చిదిద్దుతున్నారు. బంగినపల్లి, నీలం, మల్గోవ, కౌసర్, రసాలు, అల్ఫాన్సో, సువర్ణ రేఖ మొదలైన మామిడి రకాలు మనదగ్గర విరివిగా పండుతున్నాయి. పుల్లని కాయలతో పచ్చళ్లు, ఆవకాయలు, వరుగులు, పులిహోర, సలాడ్ తయారు చేసుకోవచ్చు. వేసవిలో విరివిగా పండే మామిడి ఫలాల నుంచి వాణిజ్య సంస్థలు రసాలు తీసి, నిల్వ చేస్తున్నాయి. వీటిని వివిధ పేర్లతో ఏడాది పొడవునా అమ్ముతున్నాయి. మామిడి పండులో విటమిన్–ఎ, విటమిన్–బి, విటమిన్–సి, చక్కెర, పీచు పదార్థాలు బాగా ఉంటాయి. పచ్చి కాయలను సైతం ముక్కలు కోసి ఉప్పు, కారం అద్దుకొని తినొచ్చు. వేసవిలో తాజా మామిడి పండుని పెరుగన్నంలో కలుపుకొని తింటే ఆ రుచే వేరు! మామిడి పండే కాదు, ఆకులు కూడా ఆరోగ్యాన్ని ప్రసాదించే ఔషధంగా పని చేస్తాయి. లేత ఆకులను నూరి పెరుగుతో తింటే అతిసారం తగ్గుతుంది. నిద్రలేమి గలవాళ్లు రాత్రి తియ్యని మామిడి పండు తింటే హాయిగా నిద్రపడుతుంది. కాల్చిన మామిడాకుల బూడిదకు కాలిన గాయాలను మాన్పే గుణముంది. మామిడి పండులోని టెంకను విత్తనంగా నాటి గానీ, ఆరోగ్య వంతమైన చెట్టు కొమ్మ అంటుతో గాని కొత్త మొక్కను సిద్ధం చేసుకోవచ్చు. జూన్ నుంచి డిసెంబరు నెలల్లో ఈ మొక్కలను నాటుకోవచ్చు. 'ట్రీ టాపింగ్ (గ్రాఫ్టింగ్' ద్వారా ఒకే మామిడి చెట్టుకు అనేక రకాల మామిడి పండ్లను కాయించవచ్చు. 3, 4 నెలలకు ఓసారి ఎండిన కొమ్మలను కొట్టివేసి కొంచెం కత్తిరింపులు చేస్తే కొత్త చిగుళ్లతో చెట్టు కళకళలాడుతుంది. నవంబర్‌లో పశువుల ఎరువు వేసి, చీడ రాకుండా చూసుకుంటే జనవరి, వరకు పూతవచ్చి మార్చికి పిందెలు, కాయలై మే నాటికి పండ్లను ఇస్తుంది. ఇప్పుడు ఏడాది పొడవునా కాసే మామిడి రకాలున్నాయి. వాణిజ్యపరంగా వీటినే సాగు చేస్తున్నారు. ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నారు.

# గన్నీ బ్యాగుల కోసం జాతీయ రహదారిపై రాస్తారోకో..

## ఇరువైపుల స్థంభించిన ట్రాఫిక్





మక్తల్ : పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలంటే అధికారులు గన్నీ బ్యాగులు ఇవ్వడం లేదని ఆరోపిస్తూ మక్తల్ మండల రైతులు రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. సోమవారం మధ్యాహ్నం జాతీయ రహదారిపై చేరుకుని రాస్తారోకోను చేపట్టారు. రైతులు గన్నీ బ్యాగుల కోసం సోమవారం ఉదయం మక్తల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయానికి రాగా, కార్యాలయ సిబ్బంది రైతులకు గన్ని బ్యాగులు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించారు. దీంతో అధికారుల తీరుకు విసుగు చెందిన రైతన్నలు వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం కార్యాలయం ఎదుట జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. రైతులు మాట్లాడుతూ యాసంగి సీజన్లో పంట చేతికొచ్చి ధాన్యం మొత్తం కల్లాలపై ఉన్నప్పటికీ రైతులకు అందించాల్సిన గన్నీ బ్యాగులను అందించకుండా నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. అధికారుల మొండి వైఖరి వల్ల ఆదివారం కురిసిన వర్షానికి భారీ మొత్తంలో ధాన్యం తడిసి పోయిందని వాపోయారు. అధికారులు రైతులకు తేదీల వారిగా టోకెన్ల ను జారీ చేసి సంచులు ఇవ్వాల్సి ఉండగా, ఇందుకు విరుద్ధంగా ప్రాథమిక సహకార సంఘం సిబ్బంది కాసులకు కక్కుర్తి పడి, అవసరమైన పెద్ద రైతులకు రహస్యంగా గన్నీ బ్యాగులను తరలిస్తున్నారని ఆరోపించారు. రైతన్నల రాస్తారోకోతో జాతీయ రహదారిపై భారీ ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న మక్తల్ సీఐ రామ్‌లాల్ హుటాహుటినా సిబ్బందితో ధర్నా వద్దకు వెళ్లి రైతులను సమదాయించారు. రైతులు ఏమాత్రం తగ్గకుండా, గన్నీ బ్యాగులు వచ్చేంతవరకు రోడ్డుపై ఉంటామని కూర్చోవడంతో, సీఐ జిల్లా కేంద్రంలోని ఉన్నతాధికారులతో మాట్లాడి రైతులకు కావలసిన గన్నీ బ్యాగులను అందిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. మండలంలో రైతులకు నాలుగున్నర లక్షల గన్నీ బ్యాగులు అవసరం ఉండగా, కేవలం కార్యాలయంలో 25 వేల గన్నీ బ్యాగులు మాత్రమే ఉన్నాయని, ఈ గన్నీ బ్యాగులను ఎవరికి ఇవ్వాలో అర్థం కాక కార్యాలయంలోనే నిలువ ఉంచామని పీఏసీసీఎస్ మక్తల్ కార్యాలయం సిబ్బంది రాములు తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్థులను వేంటనే పరిష్కరిస్తాం

జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి ఏప్రిల్ 28: సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం సమర్పించిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా, సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో 34 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణి ప్రధాన ఉద్దేశం ప్రజల ఫిర్యాదులను స్వీకరించి త్వరితగతిన పరిష్కారం చేయడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవి, అన్ని శాఖల జిల్లా అధికారు లు తదితరులు పాల్గొన్నారు.

జననినాదం

# మైనంపల్లి వ్యాఖ్యలతో రాజకీయ రగడ!



హైదరాబాద్, ఏప్రిల్ 26: తెలంగాణ రాజకీయ వేదిక మరోసారి ఉత్కంఠకు కేంద్రబిందువైంది. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధినేత కె.చంద్రశేఖర్ రావు (కేసీఆర్) వరంగల్‌లో నిర్వహించబోయే సభ కాంగ్రెస్ నాయకులలో ఆందోళన రేకెత్తిస్తోంది. కేసీఆర్ ఏం మాట్లాడతారు, ఎలాంటి రాజకీయ వ్యూహాలను ప్రకటిస్తారనే టెన్షన్ కాంగ్రెస్ శిబిరంలో స్పష్టంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో, బీఆర్ఎస్ నాయకుడు హరీశ్ రావు, 'వచ్చే ఎన్నికల్లో అధికారం బీఆర్ఎస్‌దే' అని ధీమా వ్యక్తం చేస్తూ కాంగ్రెస్‌ను సవాల్ చేశారు. అదే సమయంలో, మెదక్ కాంగ్రెస్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, 'కేసీఆర్ అందరి నెత్తిమీద రూ.2 లక్షల అప్పు చేసి ఎత్తుకొని వెళ్లిపోయాడు' అని వివాదాస్పద వ్యాఖ్య చేసి, రాజకీయ చర్చలను మరింత రసవత్తరం చేశారు.బీఆర్ఎస్ 25వ వార్షికోత్సవ సందర్భంగా వరంగల్‌లో నిర్వహించబోయే కేసీఆర్ సభ తెలంగాణ రాజకీయాల్లో కీలక ఘట్టంగా మారింది. కేసీఆర్ తన ప్రసంగంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను లేవనెత్తి, కొత్త హామీలతో ప్రజలను ఆకర్షించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ మౌనం వీడి, సభల ద్వారా ప్రజల్లోకి వెళ్తుండటం కాంగ్రెస్ నాయకులను కలవరపెడుతోంది. కేసీఆర్ గతంలో తన వాగ్ధాటితో ప్రజలను సమర్థవంతంగా ఆకర్షించిన చరిత్ర ఉంది.ఈ సభలో కాంగ్రెస్ హామీలైన ఆరు గ్యారంటీల అమలులో జాప్యం, రైతు రుణమాఫీ వైఫల్యం, మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్ట్‌పై విమర్శలను కేసీఆర్ ప్రధాన అస్త్రాలుగా ఉపయోగించవచ్చు. బీఆర్ఎస్ నాయకులు ఈ సభను బోనాలు, బతుకమ్మ వంటి సాంస్కృతిక ఉత్సవాలతో పోల్చుతూ, ప్రజలు భారీగా హాజరవుతారని ధీమా వ్యక్తం చేస్తున్నారు.మెదక్ కాంగ్రెస్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు చేస్తూ, 'కేసీఆర్ అందరి నెత్తిమీద 2 లక్షల అప్పు చేసి ఎత్తుకొని వెళ్లిపోయాడు' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్య రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్ర ఆర్థిక భారం గురించి సూచిస్తూ చేసినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర అప్పు 2014లో 75,577 కోట్ల నుంచి?2023 నాటికి 7 లక్షల కోట్లకు పెరిగిందని ఆరోపిస్తున్నారు.మైనంపల్లి వ్యాఖ్యలను బీఆర్ఎస్ తీవ్రంగా ఖండించింది. మెదక్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి మైనంపల్లి వ్యాఖ్యలపై పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మైనంపల్లి వ్యాఖ్యలను సోషల్ మీడియాలో ఖండిస్తూ పోస్ట్ చేసిన బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్త మ్యాకల నర్సింగ్‌రావుపై పోలీసులు దాడి చేసినట్లు ఆరోపణలు వచ్చాయి, దీనిపై కేటీఆర్ స్పందించి నర్సింగ్ రావుకు అండగా నిలిచారు.మరోవైపు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి, 'టెన్షన్ పడవద్దు, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది' అని ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు బీఆర్ఎస్ క్యాడర్‌లో ఉత్సాహాన్ని నింపాయి. హరీశ్ వ్యాఖ్యలు కాంగ్రెస్‌పై రాజకీయ ఒత్తిడిని పెంచుతూ, బీఆర్ఎస్ ఇంకా రాజకీయంగా బలంగా ఉందని సందేశం ఇస్తున్నాయి.కేసీఆర్ సభ ద్వారా బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.ఆరు గ్యారంటీల విమర్శ: కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో జాప్యం, రైతు రుణమాఫీలో వైఫల్యాలను బీఆర్ఎస్ ప్రధాన ఆయుధంగా ఉపయోగించనుంది.కేసీఆర్ వరంగల్ సభ తెలంగాణ రాజకీయాల్లో కొత్త రణరంగానికి నాంది పలకనుంది. మైనంపల్లి రోహిత్ వివాదాస్పద వ్యాఖ్యలు బీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచాయి. హరీశ్‌రావు ధీమా, కేటీఆర్ సామాజిక మాధ్యమ వ్యూహం, కేసీఆర్ రాజకీయ అనుభవంతో బీఆర్ఎస్ అధికార పీఠం వైపు అడుగులు వేస్తోంది. అదే సమయంలో, కాంగ్రెస్ ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి కొత్త వ్యూహాలను రూపొందించాల్సి ఉంది. కేసీఆర్ సభ ఒక రాజకీయ సందేశం మాత్రమే కాదు, తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ ఇచ్చే భరోసా మరియు కాంగ్రెస్‌కు హెచ్చరిక కూడా. రాబోయే రోజుల్లో ఈ రాజకీయ చర్చలు ఎలాంటి మలుపు తీసుకుంటాయో చూడాలి

# అవార్డులు వ్యాపారంగా మార్చకూడదు




రామగుండం : అవార్డులు వ్యాపారంగా మార్చకుండా నిజమైన వారిని గుర్తించి అవార్డులు ఇవ్వాలని వెలుగు సామాజిక సంస్థ గౌరవ అధ్యక్షుడు పెద్దంపేట శంకర్ అన్నారు. అంగరంగ వైభవంగా ఉగాది పురస్కారాల వేడుకలువివిధ రంగాల్లో రాణిస్తున్న వారికి అవార్డులు ప్రధానం గోదావరిఖని మార్కండేయ కాలనీలోని, ఆదిత్య రెసిడెన్సి బ్యాంకెట్ హాల్లో, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్రాలోని .పలు రంగాల వారికి సాయంత్రం ఉగాది పురస్కారాల ప్రదానో త్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్, సురభి శ్రీధర్, గౌరవ అధ్యక్షులు పెద్దంపేట శంకర్ గౌడ్, ప్రధాన

### వెలుగు గౌరవ అధ్యక్షుడు పెద్దంపేట శంకర్

కార్యదర్శి లయన్ డాక్టర్ సిహెచ్ కిషన్ రావు, సంస్థ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ తూము నరసయ్య, స్త్రీ వైద్యురాలు లయన్ డాక్టర్, లక్ష్మి వాణి వేడుకలకు హాజరై జాతీయస్థా అవార్డులను ప్రధానం చేయడం జరిగింది. అనంతరం సంస్థ బాధ్యులు మాట్లాడారు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత 16 సంవత్సరాలుగా దాతల సహకారంతో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలను చేస్తూ రావడం జరిగిందని తెలిపారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న వారందరికీ ఎలాంటి దరఖాస్తు ఫీజులు లేకుండా ఇవ్వడం జరిగిందని తెలిపారు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ వివిధ రంగాల్లో రాణిస్తున్న వారిని ప్రోత్సహిస్తూ అవార్డుల కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ముందు ముందు తమ సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమంలో పాటు ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజులు లేకుండా అవార్డుల కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలు స్వచ్ఛంద సంఘాల బాధ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అవార్డు గ్రహీతలు సీనియర్ జర్నలిస్ట్ జబ్బర్ ఖాన్, తగరపు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు అమ్మాయిలతో...

అదిలాబాద్, ఏప్రిల్ 28: కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఒకే మండపంలో ఇద్దరమ్మాయిలను ఓ యువకుడు పెళ్లి చేసుకున్నాడు. ఈ పెళ్లి అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. గత మార్చి నెల 27న లింగాపూర్ మండలంలోని ఘుంనూర్ గ్రామానికీ చెందిన సిడాం సూర్యదేవ్, జలకర్ దేవి, లాల్ దేవి అనే ఇద్దరమ్మాయిలను ఒకే మండపంలో పెళ్లి చేసుకోవడం తెలిసిందే. పెద్దల సమక్షంలో వీరి వివాహా వేడుక ఘనంగా జరిగింది. ఆ మధ్య ఏపీలోని సత్యసాయి జిల్లాలోనూ కర్ణాటకకు చెందిన ఇద్దరు అమ్మాయిలతో వివాహానికి యువకుడు సిద్ధం కాగా పోలీసులు షాకిచ్చారు. వెడ్డింగ్ కార్డు వైరల్ కావడంతో వివరాలు ఆరాతీసిన పోలీసులకు అమ్మాయిలు మైనర్లు అని తెలియడంతో ఆ పెళ్లిని ఆపివేశారు.తాజాగా ఇలాంటి వివాహామే కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మరోసారి జరగడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని అడ్డేసరా గ్రామానికి చెందిన ఆత్రం ఛత్రుషవ్ అనే యువకుడు జంగుబాయి, సోన్ దేవీ అనే ఇద్దరు యువతులను ప్రేమించాడు. వారి కుటుంబ సభ్యులను ఒప్పించి తాజాగా ఇద్దరిని ఒకే మండపంలో పెళ్లి చేసుకున్నాడు. ఆదివాసి సాంప్రదాయాలతో డోలు, సన్నాయి వాయిద్యాల నడుమ తమ ఆచార వ్యవహారాలతో ఈ వివాహ వేడుక ఘనంగా జరిగింది.గత నెల 27న ఇద్దరమ్మాయిలను ఓ యువకుడు ఒకే మండపంలో వివాహం చేసుకోగా... నేడు తాజాగా మరోసారి జిల్లాలో ఇలాంటి వివాహమే జరగడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఆ యువకుడు ఇద్దరమ్మాయిలను బాగా చూసుకుంటానని, వారితో ఇక్కడే క్షేమంగా కాపురం కొనసాగిస్తానని పెద్దల సమక్షంలో వివాహం చేసుకున్నాడు.గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు వీరి వివాహంలో వారికి తమ సాంప్రదాయ ఆచారాలతో కూడిన పెళ్లి వేడుక కార్యక్రమాలు నిర్వహించి, దూప దీప నైవేద్యం తమ సాంప్రదాయ దేవుళ్లకు సమర్పించి వివాహాన్ని జరుపుకున్నారు. ఈ వివాహ వేడుకకు వచ్చిన కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఈ నూతన వధూవరులను ఆశీర్వదించారు. జిల్లాలో రెండోసారి ఇలాంటి వివాహం చూసి జిల్లా ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు.

# అన్ని వర్గాల్లో ఉత్సాహం నింపిన కేసీఆర్ స్పీచ్

**-స్వచ్ఛందంగా తరలివచ్చి సభను సక్సెస్ చేసిండ్లు**

**-సభ సక్సెస్ కు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు**

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్**




మంథని ప్రతినిధి,ఏప్రిల్ 28: తెలంగాణ సాధన కోసం ఆవిర్భవించిన టిఆర్ఎస్ పార్టీ 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహించిన రజతోత్సవ సభలో మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ స్పీచ్ ప్రజల్లో ఉత్సాహం నింపిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. రజతోత్సవ సభకు ఎన్ని అడ్డంకులు పెట్టిన మంథని నియోజకవర్గం లోని కమాన్ పూర్, రామగిరి, ముత్తారం, మంథని, మల్హర్, కాటారం, మహాముత్తారం, మహదేవ్ పూర్, పలిమేల మండలాల నుంచి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆటో డ్రైవర్లు మరియు వివిధ వర్గాలకు చెందిన వారు స్వచ్ఛందంగా తరలివచ్చి సక్సెస్ చేసినందుకు ఆయన ధన్యవాదములు తెలియజేశారు,గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలను కార్యకర్తలను అభిమానులను సభకు తీసుకువెళ్లి సభా సక్సెస్ కు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు రజతోత్సవ సభలో కేసీఆర్ మాట్లాడిన ప్రతి మాటను అర్థం చేసుకోవాలని ఆయన పూర్తితోనే ముందడుగు వేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగిన భీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలివచ్చిన కార్మికులు కర్షకులు మేధావులు పార్టీ శ్రేణులు అన్ని వర్గాల ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు

# ఉగ్రవాదుల కు ధీటైన జవాబు ఇవ్వాలి

**- అసోసియేషన్ అధ్యక్షులు అడుసుమిల్లి సుధీర్**





కూకట్ పల్లి: ఉగ్రవాదుల దాడికి ధీటైన జవాబివ్వాలని ఎన్డీయే ప్రభుత్వాన్ని దివ్య శక్తి అసోసియేషన్ అధ్యక్షులు అడుసుమిల్లి సుధీర్ కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ మయూరి నగర్ పరిధిలోని దివ్య శక్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో పెహల్గామ్ ఉగ్రదాడిలో మృతి చెందిన 28 మంది ఆత్మ శాంతి కొరకు కొవ్వొత్తులతో దివ్య శక్తి ప్రాంగణంలో ఉగ్రవాదం నశించాలి, భారత్ మాతాకీ జై, టెర్రరిస్టులు డౌన్ డౌన్ అంటూ నినాదాలతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు అడుసుమిల్లి సుధీర్ మాట్లాడుతూ ఈనెల 22న జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గామ్ ప్రాంతంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల దాడికి ధీటైన జవాబివ్వాలని ఎన్డీయే ప్రభుత్వాన్ని కోరుతున్నామని, ఇలాంటి సంఘటనలు మళ్లి జరగకుండా ఉ ండాలంటే ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కోఆర్డినేటర్ బెనర్జీ, అసోసియేషన్ నివాసితులు భారీగా పాల్గొన్నారు.

# రక్తదాతకు మానవత వెలుగు అవార్డు




కమాన్ పూర్ ఏప్రిల్ 28.: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లోని ఎనిమిదవ కాలనీకి చెందిన కటుకూరి శంకర్కు మానవత వెలుగు అవార్డును సురభి శ్రీధర్ అందజేశారు. శంకర్ 23 సార్ల రక్తదానం చేసి ప్రాణదాతగా ఉండడంతో అతనికి ఈ అవార్డును వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు సురభి శ్రీధర్ అందజేశారు. అలాగే శంకర్ వివిధ సామాజిక కార్యక్రమాల్లో పాలు పంచుకుంటూ ప్రజలకు తన వంతుగా సహాయం చేస్తారు. గోదావరిఖనిలో నిర్వహించిన ఉగాది పురస్కారం 2025 మానవతా వెలుగు అవార్డు ఆయనకు వరించింది. ఈ కార్యక్రమంలో పెద్దంపేట శంకర్, డాక్టర్ వాణి, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రామ్ కిషన్ రావు , తోపాటు పలువురు పాల్గొన్నారు. కాగా కట్కూరి శంకర్ కు అవార్డు రావడం పట్ల ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కొండల్లో, గుట్టల్లో జల్లెడ పడుతున్నారు



వరంగల్ , ఏప్రిల్ 28 : కర్రెగుట్టల్లో భద్రతా దళాల కూంబింగ్ ఆరో రోజూ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కొత్త కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా జవాన్లు భారీ సొరంగాన్ని గుర్తించారు. మావోయిస్టులు ఇన్నాళ్లు ఇక్కడే తలదాచుకున్నట్టు అనుమానిస్తున్నారు. హిడ్మా తప్పించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.ఛత్తీస్‌గఢ్– తెలంగాణ సరిహద్దులోని కర్రెగుట్టల్లో ఆరో రోజూ కూంబింగ్ కొనసాగుతోంది. మావోయిస్టుల కోసం బ్లాక్ హిల్స్ అడవుల్లో ముమ్మరంగా గాలింపు చేపట్టారు. ఈ గుట్టలను అన్నివైపుల నుంచి భద్రతా బలగాలు చుట్టుముట్టారు. ఈ నేపథ్యంలో కొత్త విషయం వెలుగులోకి వచ్చింది. భద్రతా బలగాలు భారీ సొరంగాన్ని గుర్తించాయి. దాదాపు వెయ్యి మంది వరకు తలదాచుకునేందుకు వీలుగా దీని నిర్మాణం ఉందిగుట్టలో పెద్ద మైదానంతో విశాలంగా ఉన్న సొరంగాన్ని జవాన్లు గుర్తించారు. ఇందులో నీటి వసతి, ఇతర సౌకర్యాలున్నట్లు తెలుస్తోం ది. కొన్ని నెలల పాటు మావోయిస్టులు ఈ సొరంగంలోనే ఉన్నట్లు భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి. అటు ఈ గుట్టల్లో పెద్ద సంఖ్యలో ఉన్న మావోయిస్టులు కూడా డీహైడ్రేషన్‌కు గురయ్యారని, వారి పరిస్థితి విషమంగా మారుతోందని భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి.నిరంతరం జరుగుతున్న ఈ ఆపరేషన్ కారణంగా.. మావోయిస్టులు ఆహారం కోసం ఇబ్బందులు పడుతూ ఉండొచ్చని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. మావోయిస్టులు ప్రస్తుతం దాక్కున్న అన్ని కొండలను చుట్టుముట్టే వరకు.. ఈ ఆపరేషన్ కొనసాగించాలని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. ములుగు జిల్లా వెంకటాపురం సరిహద్దును కేంద్రంగా చేసుకొని ఛత్తీస్‌గఢ్‌లోని కొత్తపల్లి మొదలుకొని భీమారంపాడు, కస్తూరిపాడు, చినఉట్లపల్లి, పెదఉట్లపల్లి, పూజారికాం కేర్, గుంజపర్తి, నంబి, ఎలిమిడి, నడిపల్లి, గల్గంలో ప్రధానంగా ఆపరేషన్ కొనసాగుతోంది.ఎంతో కష్టపడి కొంతమేరకు ఎక్కగలిగిన బలగాలు.. మావోయిస్టులు తలదాచుకున్నట్లు భావిస్తున్న సొరంగాన్ని గుర్తించాయి. ఇప్పటి వరకు ముగ్గురు మహిళా మావోయిస్టుల మృతదేహాలను, ఆయుధాలను, పెద్దఎత్తున పేలుడు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే శనివారం భారీ సంఖ్యలో మావోయిస్టులు మృతిచెం దినట్లుగా ప్రచారం జరిగింది. కానీ అధికారిక ప్రకటన వెలువడలేదు. మరోవైపు కర్రెగుట్టల నుంచి మోస్ట్ వాంటెడ్ హిడ్మా సహా.. మావోయిస్టు దళాలు తప్పించుకున్నట్టు తెలుస్తోంది. భద్రతా బలగాల రాకను పసిగట్టి మకాం మార్చినట్లు సమాచారం. ఈ ఆపరేషన్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మహిళా మావోయిస్టులు తప్ప మరెవరూ చనిపోలేదని.. పోలీసు వర్గాల ద్వారా తెలిసింది. ఎండలు మండుతున్న వేళ ఆపరేషన్ చేపట్టిన బలగాలు కూడా నీరసించిపోతున్నాయి. రోజుల తరబడి నడకతో 100 మందికి పైగానే జవాన్లు వడదెబ్బ, డీహైడ్రేషన్‌కు గురయ్యారని తెలుస్తోంది. ములుగు జిల్లా వెంకటాపురం సరిహద్దును కేంద్రంగా చేసుకొని.. ఛత్తీస్‌గఢ్‌లోని కొత్తపల్లి మొదలుకొని భీమారంపాడు, కస్తూరిపాడు, చినఉట్లపల్లి, పెదఉట్లపల్లి, పూజారికాంకేర్, గుంజపర్తి, నంబి, ఎలిమిడి, నడిపల్లి, గల్గంలో ప్రధానంగా ఆపరేషన్ కొనసాగుతోంది.రుద్రారం వరకు 90 కిలోమీటర్ల పొడవున ఉన్న కర్రెగుట్టలను తమ అధీనంలోకి తెచ్చుకునేందుకు.. బలగాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. దట్టమైన అడవులను జల్లెడ పడుతూ కొండలపైకి చేరుకునే ప్రయత్నం చేస్తున్నాయి.భద్రతా బలగాలు అతి కష్టం మీద శనివారం సాయంత్రం కొంతమేరకు గుట్టలపైకి ఎక్కగలిగాయి. మావోయిస్టులు తలదాచుకున్నట్లు భావిస్తున్న సొరంగాన్ని గుర్తించాయి.ఈ ప్రాంతంలో ఆపరేషన్ ప్రారంభించిన తర్వాత.. ఇప్పటి వరకు ముగ్గురు మహిళా మావోయిస్టుల మృతదేహాలను, ఆయుధాలను, పెద్దఎత్తున పేలుడు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని పోలీసులు చెబుతున్నారు.కూంబింగ్ జరుగుతుండగా.. శనివారం భారీ సంఖ్యలో మావోయిస్టులు మృతిచెందినట్లుగా ప్రచారం జరిగింది. కానీ.. ఇటు తెలంగాణ, అటు ఛత్తీస్‌గఢ్ పోలీస్ ఉన్నతాధికారులు నిర్ధారించలేదు.కర్రెగుట్టల అభయారణ్యంలో ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్‌ల ఏర్పాటు వేగంగా సాగుతున్నట్లు తెలుస్తోంది. నక్సల్స్‌కు కంచుకోటగా ఉన్న అబూజ్‌మడ్‌ను వీటితోనే ఛిన్నాభిన్నం చేశారు. అదే తరహాలో ఇక్కడా ఎఫ్ఓబీలు నెలకొల్పి మావోయిస్టులను నిలువరించాలని ప్రణాళిక రూపొందించినట్లు తెలుస్తోంది.బ్లాక్ హిల్స్ సమీపంలో ఇప్పటికే ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీమారంపాడు, పూజారికాంకేర్, నంబి, గల్గం, తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూసుగుప్పలో బేస్ క్యాంపులు కొనసాగుతున్నాయి.ప్రస్తుతం కర్రెగుట్టల కు అనుబంధంగా ఉన్న పామునూరు, తడపల, పెనుగోలు ప్రాంతాల్లో వాటి ఏర్పాటు ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ క్యాంపుల్లో దాని పరిధికి అనుగుణంగా 500 నుంచి 1000 మంది జవాన్లతో భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ ఆపరేషన్‌లో.రక్షణ దళానికి చెందిన అత్యాధునిక హెలికాప్టర్లు కీలక భూమిక పోషిస్తున్నాయి. నిత్యం గుట్టలపై చక్కర్లు కొడుతున్నాయి. మావోయిస్టులు బంకర్లలో దాక్కున్నారన్న అనుమానంతో వారిని బయటకు రప్పించేందుకు పెద్దఎత్తున బ్యారెల్ గ్రెనేడ్ లాంచర్‌లను వినియోగిస్తున్నట్లు సమాచారం.డజన్ల సంఖ్యలో అధునాతన డ్రోన్లతో బ్లాక్ హిల్స్‌ను నిశితంగా పరిశీలిస్తున్నారు. ఈ ఆపరేషన్ మరో వారంపాటు కొనసాగనున్నట్లు తెలుస్తోంది. బలగాలకు అందుకు సరిపడా సామాగ్రిని సిద్ధం చేసి పంపారు. ఈ ఆపరేషన్‌తో సమీప గిరిజన గ్రామాలు వణికిపోతున్నాయి.

# 'ప్రతి వ్యాయామాన్ని ఫ్యాషన్‌గా చేయండి'..



రౌడీ హీరో విజయ్ దేవరకొండ నటించిన 'లైగర్' మూవీతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన యంగ్ బ్యూటీ అనన్య పాండేగురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే ఈ చిత్రం అనుకున్నంతగా విజయం సాధించలేదు. దీంతో టాలీవుడ్‌కి గుడ్ బై చెప్పేసి బాలీవుడ్‌కి చెక్కేసింది. అక్కడ అడపా దడపా సినిమాలు చేస్తూ హీరోయిన్‌గా రాణిస్తోంది. అలాగే నిత్యం సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉంటూ తన హాట్ హాట్ అందాలతో కుర్రకారుకు హీట్ పుట్టిస్తోంది. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. తాజాగా అనన్య పాండే తన ఇన్‌స్టాగ్రామ్ లో కొన్ని ఫొటోలు షేర్ చేసింది. అందులో పర్పుల్ కలర్ జిమ్ వేర్‌లో దర్శనమిచ్చింది. అలాగే కొన్ని క్యూట్ స్మైల్‌తో ఫొటోలకు స్టిల్స్ ఇచ్చింది. ఇక వాటిని సామాజిక మాధ్యమాల్లో షేర్ చేస్తూ.. 'స్కెచర్స్ నుండి వచ్చిన ఈ బాంబ్ దుస్తులలో ప్రశాంతంగా ఉండలేక పోతున్నాను.. ప్రతి వ్యాయామాన్ని ఫ్యాషన్‌గా చేయండి' అనే క్యాప్షన్ రాసుకొచ్చింది. దీంతో ఈ పోస్ట్ కాస్తా నెట్టింట వైరల్‌గా మారింది.ఇక దీన్ని చూసిన నెటిజన్లు ఈ అవుట్ ఫిట్‌లో గార్జియస్‌గా ఉన్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# దర్శకుడిగా శైలేష్ ప్రతిభ చూస్తారు



'హిట్ 3' ప్రమోషన్ కంటెంట్ అదిరిపోయింది. దానికి తగ్గట్టే సినిమా కూడా పెద్ద హిట్ అవుతుందని ఆశిస్తున్నా. వందశాతం సక్సెస్ ఉన్న ప్రొడ్యూసర్ ప్రశాంతి తిపిర్నేని. ఈ సినిమా కూడా హిట్.. నోడౌట్. 'హిట్' ఫ్రాంచైజీలో ఎన్ని సినిమాలైనా చేయొచ్చు. ప్రయత్నిస్తే శైలేష్ చేయగలరు. నాని నా అంచనాలను మించి ఎదిగాడు. ఇంకా ఎదగాలని ఆశిస్తున్నా.' అని అగ్ర దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి అన్నారు. అగ్రహీరో నాని అప్ కమింగ్ సినిమా 'హిట్: ది 3rd కేస్'. శ్రీనిధిశెట్టి కథానాయిక. దర్శకుడు శైలేష్ కొలను 'హిట్' ప్రాంచైజీలో ఇది మూడో సినిమా. ప్రశాంతి తిపిర్నేని, నాని కలిసి నిర్మించారు. మే 1న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో అతిథిగా వచ్చిన రాజమౌళి పై విధంగా స్పందించారు. హీరో నాని మాట్లాడుతూ %-% ' ఒక థ్రిల్లర్, ఒక కమర్షియల్ మాస్ సినిమా కలిస్తే ఎలా ఉ ంటుందో 'హిట్ 3' అలా ఉంటుంది. దర్శకుడిగా శైలేష్ స్ట్రెంత్ ఏంటో మే 1న చూస్తారు. ఒక అద్భుతమైన థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతున్నామని ప్రామిస్ చేస్తున్నా. షానుజాన్ కెమెరా ఈ సినిమాకు మెయిన్ పిల్లర్. మిక్కీ.జె.మేయర్ తన ఆర్ఆర్‌తో ప్రాణం పోశారు. మృదులగా శ్రీనిధి అద్భుతంగా చేసింది. మే1న సినిమాపై మనకున్న ప్రేమను దేశం మొత్తం వినిపించేలా చేద్దాం.' అని నాని చెప్పారు. ఇంకా రమా రాజమౌళి, విశ్వక్‌సేన్, అడివి శేషు, డైరెక్టర్ రామ్ జగదీష్, డీవోపీ సానుజాన్ వర్గీస్, కోమలి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# థియేటర్లన్నీ ఇంద్రలోకాలే..




అగ్ర నటుడు చిరంజీవి, అగ్ర నటి శ్రీదేవి జంటగా నటించిన ఎవర్‌గ్రీన్ క్లాసిక్ 'జగదేకవీరుడు- అతిలోక సుందరి'. 1990 మే 9న విడుదలైన ఆ సినిమా పాత రికార్డులన్నింటినీ తిరగరాసి, కొత్త రికార్డు నెలకొల్పింది. టాలీవుడ్ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ విజయాన్ని నమోదు చేసింది. ప్రస్తుతం రీరిలీజ్‌ల ట్రెండ్ నడుస్తున్న నేపథ్యంలో.. కె.రాఘవేంద్రరావు దర్శకత్వంలో సి.అశ్వనీదత్ నిర్మించిన ఈ ఎవగ్రీన్ క్లాసిక్ 35ఏండ్ల తర్వాత మళ్లీ థియేటర్లలో సందడి చేయనుంది. మే 9న సినిమాను గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నట్టు ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. 2డీతోపాటు త్రీడీలోనూ ఈ సినిమా ప్రేక్షకుల్ని పలకరించనుంది. చిరంజీవి, శ్రీదేవిల నటన, కె.రాఘవేంద్రరావు దర్శకత్వ ప్రతిభ, ఇళయరాజా సంగీతం, నిర్మాత అశ్వనీదత్ భారీ నిర్మాణ విలువలు ఈ తరం ప్రేక్షకులను కూడా మెస్మరైజ్ చేయడం ఖాయమని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.


# సినిమా

# శ్రీలీలకు బాలీవుడ్‌లో మరో బంపర్ ఆఫర్!



టాలీవుడ్‌లో వరుస చిత్రాలతో దూసుకుపోతున్న యంగ్ హీరోయిన్ శ్రీలీల బాలీవుడ్‌లోనూ తన సత్తా చాటేందుకు సిద్ధమవుతోంది. పుష్ప 2లోని కిస్సిక్ పాటకు దేశవ్యాప్తంగా వచ్చిన క్రేజ్‌తో ఆమెకు బాలీవుడ్‌లో అవకాశాలు క్యూ కడుతున్నాయి. ఇప్పటికే కార్తీక్ ఆర్యన్‌తో కలిసి ఓ చిత్రంలో నటిస్తున్న శ్రీలీలకు తాజాగా మరో భారీ ఆఫర్ వచ్చినట్లు తెలుస్తోంది. 'డ్రీమ్ గర్ల్' ఫేమ్ రాజ్ శాండిల్య దర్శకత్వంలో సిద్ధార్థ్ మల్హోత్రా హీరోగా ఓ చిత్రం తెరకెక్కనుంది. ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర కోసం శ్రీలీల, అనన్య పాండేలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే, ప్రధాన హీరోయిన్‌గా శ్రీలీలకే అవకాశం దక్కే సూచనలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. రాజ్ శాండిల్య కామెడీ చిత్రాలకు పేరుగాంచిన దర్శకుడు కావడంతో, ఈ చిత్రం కూడా అదే తరహాలో ఉండనుందని తెలుస్తోంది. ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉండనున్నారని టాక్. శ్రీలీల ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుసగా కనిపిస్తోంది. కార్తీక్ ఆర్యన్‌తో కలిసి చేస్తున్న సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రం విడుదల కాకముందే మరో స్టార్ హీరోతో నటించే అవకాశం దక్కించుకోవడం విశేషం. ఇక టాలీవుడ్‌లోనూ శ్రీలీల బిజీగానే ఉంది. ప్రస్తుతం మాస్ మహారాజ రవితేజతో కలిసి 'మాస్ జాతర' అనే చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్లు, టీజర్, పాటలు ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని క్రియేట్ చేశాయి. దీంతో పాటు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్'తో పాటు మరికొన్ని తెలుగు ప్రాజెక్టులు కూడా శ్రీలీల చేతిలో ఉన్నాయి. శ్రీలీల దూకుడు చూస్తుంటే, రష్మిక మందన్నలాగే ఆమె కూడా బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా ఎదుగుతుందో లేదో వేచి చూడాలి.

# రాజమౌళి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన నటి ఆశ్రిత



ప్రముఖ దర్శకుడు రాజమౌళి గురించి నటి ఆశ్రిత వేమగంటి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బాహుబలి సినిమాతో తెలుగు సినీ పరిశ్రమలోకి అడుగు పెట్టిన ఆశ్రిత, తన వయసుకు మించిన పాత్రలో నటించారు. బాహుబలి తర్వాత పలు చిత్రాల్లోనూ పెద్ద తరహా పాత్రల్లోనే నటిస్తూ వస్తున్న ఆశ్రిత తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ రాజమౌళిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బాహుబలి సినిమా నిర్మాణ సమయంలో తన వయసు కేవలం 27 సంవత్సరాలేనని, కానీ అందులో తనను దర్శకుడు రాజమౌళి చాలా పెద్ద దానిలాగా చూపించారని అన్నారు. తాను ప్లస్ సైజులో ఉండటంతో అలా సులువుగా కనిపించేశానని చెప్పుకొచ్చారు. రాజమౌళి విజన్ చాలా బాగుంటుందని అన్నారు. ఆయన వల్లనే తనకు చాలా మంచి పేరు వచ్చిందన్నారు.కానీ ఆ తర్వాత కూడా తనకు అలాంటి పాత్రలే ఎక్కువగా వచ్చాయన్నారు. తాను ప్లస్ సైజులో ఉండటవే ఇందుకుకారణమైందనిఅన్నారు. ఎక్కు వగాఅలాంటి పాత్రలు రావడంతో చాలా ఇబ్బంది పడినట్లు తెలిపారు. తన వయస్సు తక్కువేఅయినప్పటికీ పెద్దవయసు పాత్రల్లో నటించాల్సి న పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. తన కంటే ఎక్కువ వయసు ఉన్న వారు అదే చిత్రంలోచిన్న వయసు పాత్రల్లో నటిస్తున్నారన్నారు. సినిమా అన్న తర్వాత అన్ని పాత్రల్లో నటించాలని అందరూ తనను ఒప్పించే ప్రయత్నం చేస్తున్నారని, అందుకే ఇష్టం లేకపోయినా ఇలాంటి పాత్రల్లో నటించేందుకు ఒప్పుకుంటున్నానని తెలిపారు. తనకు బాహుబలి తర్వాత ఎంసీఏ, క్రాక్, డియర్ కామ్రేడ్, యాత్ర, యానిమల్ వంటి సినిమాలతో మంచి గుర్తింపు వచ్చిందని ఆశ్రిత చెప్పారు.

# 'కోర్ట్' తర్వాత దొరికిన వరం

"సారంగపాణి జాతకం' టీమ్‌తో పనిచేయడం నా అదృష్టం. ఈ ఛాన్సిచ్చిన ఇంద్రగంటి మోహనకృష్ణగారికి థ్యాంక్స్. టాలీవుడ్‌లో వచ్చిన గొప్ప సినిమాల లిస్ట్‌లో శివలెంక కృష్ణప్రసాద్‌గారి సినిమాలుంటాయి. వాటిలో ఎక్కడో ఒకచోట నాపేరు కూడా ఉంటుందంటే గర్వంగా ఉంది. రూప అందమైన నటి మాత్రమే కాదు, అద్భుతమైన నటి కూడా. అందుకే నేను కూడా ఆమె పక్కన బావున్నా. వెన్నెల కిశోర్, వైవా హర్షలతో మళ్లీ పనిచేయాలనుంది. 'కోర్ట్' తర్వాత నాకెరీర్‌కి 'సారంగపాణి జాతకం' ఓ వరం.' అని హీరో ప్రియదర్శి అన్నారు. ఆయన హీరోగా నటించిన చిత్రం 'సారంగపాణి జాతకం'. రూపా కొడవయూర్ కథానాయిక. ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకుడు. శివలెంక కృష్ణప్రసాద్ నిర్మాత. ఇటీవలే సినిమా విడుదలైంది. హైదరాబాద్‌లో నిర్వహించిన సినిమా సక్సెస్‌మీట్‌లో ప్రియదర్శి మాట్లాడారు. ఇంద్రగంటి మోహనకృష్ణ మాట్లాడుతూ 'శివలెంక కృష్ణప్రసాద్‌గారి సంస్థలో సమ్మోహనం, జెంటిల్‌మెన్ సినిమాలు చేశా. అవి విజయాలు సాధించాయి. ఇప్పుడు 'సారంగపాణి జాతకం' చేశా. హ్యాట్రిక్ పూర్తయింది. పదికాలాల పాటు గుర్తుపెట్టుకునే గొప్ప సినిమాలు మా కాంబినేషన్‌లో రావడం ఆనందంగా ఉంది. ఈ సినిమాకు బ్లాక్‌బస్టర్ టాక్ రావడం ఇంకా ఆనందంగా ఉంది. ఆర్టిస్టులు, టెక్నీషియన్స్ అందరూ ప్రాణం పెట్టారు. అచ్చమైన తెలుగువాళ్లు నటించిన తెలుగు చిత్రమిది. ఇది నా కెరీర్‌లోనే స్పెషల్ మూవీ.' అని చెప్పారు. ఇష్టపడి, కష్టపడి చేసిన సినిమా ఇదని, మంచి టాక్‌తో దూసుకుపోతున్నదని, ఫ్యామిలీతో ఈ సినిమా చూస్తే వచ్చే కిక్ వేరేలా ఉంటుందని నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ అన్నారు. ఇంకా కథానాయిక రూపా కొడవయూర్, వెన్నెల కిశోర్, అవసరాల శ్రీనివాస్, వైవా హర్ష, డీవోపీ పీజీ విందా కూడా మాట్లాడారు.

Printed,PublishedandOwnedbyJADAVROHIDAS, PrintedatJADAVROHIDAS ,Associate printers,Padmanagar,Asifabad,Dist,Telangana-500001Publishedat,JANANINADAM,H..NO.12-27,Village;Fatkal , Mangi,Mandal;Lingapur,Dist:komaramBheem (Asifabad),State Telangana-505001,Editor:JADAV ROHIDAS RNI No.TELTEL/2023/12314,Cell:9550100197,9490111460.